వార్తా పత్రికలు,
అధిక సంఖ్యలో పుస్తకముల ముద్రణ కోసం సంప్రదించండి.
9393949345.
విశాఖ సమాచారమ్ ప్రెస్
మల్టీకలర్ వెబ్ ఆఫ్‌సెట్ ప్రింటర్స్

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

వైజాగ్ మీడియా ట్రైనింగ్ సెంటర్
ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియాలో రిపోర్టింగ్- డీటీపీ- ప్రింటింగ్- వీడియో ఫిల్మింగ్- సబ్ ఎడిటింగ్- మార్కెటింగ్- అడ్వర్టైజింగ్‌లలో ఉచిత శిక్షణ కొరకు సంప్రదించండి.
9393949345

RNI No.52722/90 సంపుటి : 33 సంచిక : 98 విశాఖపట్నం, 24 జనవరి 2023 మంగళవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

## రోడ్లు భవనాల శాఖపై పంచాయితీ పురపాలక గిరిజన సంక్షేమాధికారులతో జగన్ సమీక్ష



**తాడేపల్లి:** ఆంధ్రప్రదేశ్‌లో రోడ్ల పరిస్థితిపై దురుద్దేశంతోనే కొన్ని మీడియా సంస్థలు నెగెటివ్‌గా ప్రచారం చేస్తున్నాయని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో ఆయన రోడ్లు, భవనాల శాఖపై పంచాయితీరాజ్, పురపాలక, గిరిజన సంక్షేమశాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారుల వద్ద ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు.

రాష్ట్రంలో ఉన్న రోడ్లను పూర్తిగా బాగు చేయండి. కొత్తగా వేస్తున్న రోడ్లను నాణ్యతతో వేయండి. మరలా రెండేళ్లకే రిపేర్లకు వచ్చే అవకాశం కనిపించకూడదు. కనీసం ఏడేళ్లైనా అవి పాడవ్వకుండా ఉండేలా చూసుకోండి. తద్వారా నిర్వహణ కూడా సజావుగా, నాణ్యతతో సాగుతుందని అధికారులను ఆదేశించారాయన. ఇందుకోసం నియోజకవర్గాన్ని ఒక యూనిట్‌గా తీసుకుని.. అందులో ప్రధానమైన రోడ్లన్నింటినీ పూర్తిచేయాలని సూచించారాయన.

**నేల స్వభావంతోనే సమస్య..**

ఉభయ గోదావరి జిల్లాలతో పాటు కృష్ణా, గుంటూరు జిల్లాల్లో నేల స్వభావం రీత్యా రోడ్లు త్వరగా పాడైపోతున్నాయని, భారీ వాహనాలు తిరిగే సరికి కుంగిపోతున్నాయని అధికారులు సీఎం జగన్‌కు నివేదించారు. అయితే.. ఇలాంటి చోట్ల ఫుల్ డెప్త్ రిక్లమేషన్ (ఎఫ్‌డీఆర్) టెక్నాలజీని వాడితే ప్రయోజనం ఉంటుందని అధికారులు ప్రతిపాదించగా.. అందుకు సీఎం వైఎస్ జగన్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు.

ఖర్చు ఎక్కువైనా నాణ్యత బాగుంటుందన్న సీఎం జగన్.. మొదటి దశలో వేయి కిలోమీటర్ల మేర ఎఫ్‌డీఆర్ టెక్నాలజీతో చేపట్టాలని ఆదేశించారు. వచ్చే జూన్, జులైకల్లా ఈ పద్ధతిలో నిర్దేశించుకున్న మేరకు రోడ్లు వేయాలని, అలాగే అసంపూర్తిగా ఉన్న బ్రిడ్జిలను కూడా పూర్తిచేయాలని సీఎం జగన్ అధికారులకు తెలిపారు. కడప, బెంగళూరు రైల్వేను లైనుపై దృష్టిపెట్టాలని, విశాఖ నుంచి భోగాపురానికి వెళ్లే రోడ్డు నిర్మాణంపైనా దృష్టిపెట్టాలని అధికారులకు తెలిపారాయన.

**బాగు చేస్తున్నా.. విషప్రచారమే!**

అధికారులతో సీఎం జగన్.. రోడ్లు బాగు చేసిన తర్వాత నాడు-నేడు ద్వారా ఆ వివరాలను ప్రజల ముందు ఉంచాలని అధికారులకు సీఎం జగన్ సూచించారు. "ఇంత ఖర్చుచేసి రోడ్లు బాగుచేస్తున్నా నెగిటివ్ ప్రచారం తప్పట్లేదు. దురుద్దేశంతో కొన్ని మీడియా సంస్థలు నెగెటివ్ ప్రచారం చేస్తున్నాయి. ఇన్ని అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నా.. కంటగింపుతో విష ప్రచారం చేస్తున్నాయి. వాళ్ల కడుపుమంటకు మందులేదు. అందుకే మనం చేస్తున్న అభివృద్ధి పనులను ఎప్పటికప్పుడు ప్రజల ముందు ఉంచాలి. అన్ని (మిగతా 2లో)

## లైఫ్ సైన్సెస్ సజీవం, నిత్యనూతనం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** లైఫ్ సైన్సెస్ సజీవమని, నిత్యనూతనమని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. సోమవారం ఉదయం ఏయూ హ్యూమన్ జెనిటిక్స్ విభాగం గోల్డెన్ జూబ్లీ సంవత్సరాన్ని పురస్కరించుకుని, ఇండియన్ సొసైటీ ఆఫ్ హ్యూమన్ జెనిటిక్స్ (ఐఎస్‌హెచ్‌జి) 47వ వార్షికోత్సవ సమ్మేళనాన్ని ఏయూ కన్వెన్షన్ సెంటర్‌లో ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా 'న్యూ జెనిటిక్స్ అండ్ ఇట్స్ కంట్రిబ్యూషన్ టు హ్యూమన్ హెల్త్ అండ్ వెల్త్' అంతర్జాతీయ సదస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా వీసీ ప్రసాద రెడ్డి మాట్లాడుతూ బేసిక్ సైన్సెస్‌లో పరిశోధనలు మరింత విస్తృతం కావాలన్నారు. వచ్చే సంవత్సరం నుంచి కంప్యూటర్ సైన్స్, జెనిటిక్స్ శాస్త్రాల సమ్మేళనంతో బి.టెక్ కోర్సును నిర్వహిస్తామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన రెడ్డి ఉన్నత విద్యకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ ప్రోత్సహిస్తున్నారన్నారు. ఏయూలో అతిపెద్ద స్టార్టప్ ఎకోసిస్టమ్‌ను అభివృద్ధి చేస్తున్న విధానం వివరించారు. ఆలోచనలను, ఆవిష్కరణలుగా, పారిశ్రామిక వ్యవస్థగా తీర్చిదిద్దడానికి అవసరమైన సహకారం అందిస్తామన్నారు. న్యూ జెనిటిక్స్ అనేక వ్యాధులకు పరిష్కారాలను చూపుతోందన్నారు. స్థానికంగా ఎదురువుతున్న ఉద్దానం సమస్యల వంటి అంశాలపై పరిశోధనలు జరపాలన్నారు. ఉద్దానం (మిగతా 2లో)

## జీవో నంబర్ 1పై హైకోర్టు సీజే ఆగ్రహం




ఏపీ ప్రభుత్వం జారీ చేసిన జీవో నంబర్ 1 వ్యవహారం ఇవాళ హైకోర్టు రెగ్యులర్ బెంచ్ లో ఇవాళ విచారణకు వచ్చింది. అయితే ఈ జీవో అమలుపై తాత్కాలిక స్టే విధిస్తూ వెకేషన్ బెంచ్ గతంలో ఇచ్చిన ఆదేశాలపై హైకోర్టు సీజే స్పందించారు. వెకేషన్ బెంచ్ నిర్ణయాన్ని తప్పుబడుతూ సీజేఐ ఇవాళ పలు సంచలన వ్యాఖ్యలు చేశారు. దీంతో ఇప్పటికే హైకోర్టు నుంచి సుప్రీంకోర్టుకు వెళ్లి అక్కడి నుంచి మరోసారి హైకోర్టు రెగ్యులర్ బెంచ్ కు చేరిన ఈ వ్యవహారం మరో మలుపు తిరిగినట్లయింది.

జీవో నంబర్ 1పై వెకేషన్ బెంచ్ స్టే ఏపీ ప్రభుత్వం కందుకూరు, గుంటూరు తొక్కిసలాట ఘటనల నేపథ్యంలో జీవో నంబర్ 1ను తీసుకొచ్చింది. దీని ప్రకారం రోడ్లపై ర్యాలీలు, రోడ్ షోలు, సభలు దాదాపుగా నిషేధించారు. దీన్ని సవాల్ చేస్తూ సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ హైకోర్టును ఆశ్రయించారు. అయితే అప్పటికే హైకోర్టు సంక్రాంతి సెలవులు ప్రకటించడంతో వెకేషన్ బెంచ్ దీనిపై విచారణ చేపట్టింది. అంతే కాదు రాష్ట్ర ప్రభుత్వం తరపున హాజరైన ఏజీ శ్రీరాం సుబ్రమణ్యం అభ్యంతరం చెప్పినా పట్టించుకోకుండా జీవో నంబర్ 1పై స్టే కూడా ఇచ్చేసింది. ఇప్పుడు ఈ ఆదేశాలు వివాదాస్పదమయ్యాయి.

సుప్రీంకోర్టుకెళ్లిన జగన్ సర్కార్ జీవో నంబర్ 1 అమలుపై ఈ నెల 23న వరకూ అంటే ఇవాళ్టి వరకూ తాత్కాలిక స్టే ఇస్తూ జస్టిస్ బట్టు దేవానంద్ నేతృత్వంలోని హైకోర్టు వెకేషన్ బెంచ్ గతంలో ఆదేశాలు ఇచ్చింది. అయితే ఈ ఆదేశాలను సవాల్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. దీంతో విచారణ జరిపిన సుప్రీంకోర్టు.. హైకోర్టు తాత్కాలిక స్టేపై జోక్యం చేసుకునేందుకు నిరాకరించింది. అంతే కాదు ఈ వ్యవహారాన్ని హైకోర్టులోనే తేల్చుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని సూచించింది. దీంతో ప్రభుత్వం తిరిగి హైకోర్టును ఆశ్రయించింది.

వెకేషన్ బెంచ్ పై సీజే ఫైర్ జీవో నంబర్ 1 విషయంలో హైకోర్టు వెకేషన్ బెంచ్ గతంలో విచారణ చేపట్టడం, తాత్కాలిక స్టే విధింపును ఇవాళ చీఫ్ జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా తప్పుబట్టారు. జీవో నంబర్ 1 విషయంలో గతంలో వెకేషన్ బెంచ్ న్యాయమూర్తి ఇచ్చిన ఆదేశాల్ని ఇవాల ప్రధాన న్యాయమూర్తి పరిశీలించారు. ఈ సందర్భంగా వెకేషన్ బెంచ్ తీరుపై సీజే తీవ్ర అభ్యంతరం తెలిపారు. బెంచ్ ను ఉద్దేశించి సీజే సంచలన వ్యాఖ్యలు చేశారు. ఫైనల్ గా వెకేషన్ బెంచ్ ఇచ్చిన తీర్పును సమీక్షించేందుకు సిద్ధమయ్యారు.

హైకోర్టు సీజే తీవ్ర (మిగతా 2లో)

## ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవా సంఘు సమాఖ్యే మహాసభ నిర్వహించింది



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** నగరంలోని అంబికా సీ గ్రీన్ హొటల్ లో ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవా సంఘం సమాఖ్య మహాసభ నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా భారతీయ జనతా పార్టీ రాజ్యసభ ఎంపీ జీవీఎల్ నరసింహారావు హాజరయ్యారు. ఈ సందర్భంగా సభను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణులకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి స్పష్టమైన భాగస్వామ్యం లేదన్నారు! బ్రాహ్మణ సంఘానికి చెందిన ఎమ్మెల్యే ఒక్కరే ఉన్నారు, నేను ప్రజలందరినీ కలిసి వారి సమస్యలను ప్రజలకు చక్కగా అందించి ఉంటే, అప్పుడు సమస్య పరిష్కారం అయ్యేది. ప్రజలకు ఇలాంటి సమస్యలు ఉంటే తెలియజేయాలని కోరారు. బ్రాహ్మణ కార్పొరేషన్ అధ్యక్షుడు సీతం రాజు సుధాకర్ మాట్లాడుతూ.. ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న బ్రాహ్మణులందరికీ బ్రాహ్మణ కార్పొరేషన్ ఆర్థిక సహాయం చేస్తుందని.. అందించిన వాటిని వినియోగించుకోవాలని సూచించారు.

సంస్థ అధ్యక్షులు సత్యవాడ దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో ఇప్పటి వరకు సంస్థ విశేష కృషి చేసిందన్నారు. దీనితో పాటు సామూహిక ఉపనయనం, వివాహం, పిల్లల చదువులు వంటి కార్యక్రమాలు పేద బ్రాహ్మణులలో ఉచితంగా చేయబడుతున్నాయి. సంస్థ ప్రధాన కార్యదర్శి కోనూరు సత్యనారాయణ (సతీష్‌కుమార్) మాట్లాడుతూ ప్రతి 2 సంవత్సరాలకు ఒకసారి సామూహిక వివాహ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, దీంతోపాటు ప్రతి సంవత్సరం సామూహిక ఉపనయనం, సామూహిక గోపూజ తదితర కార్యక్రమాలను సంస్థలోని అన్ని శాఖలు ప్రత్యేకంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 2021 మరియు 22 సంవత్సరాలకు సంబంధించిన ఖాతాలను హెచ్‌చెచ్ సంస్థ కోశాధికారి మనోహర్ రావు సమర్పించారు. ప్రత్యేక సభ్యులచే గౌరవప్రదంగా ఆమోదించబడింది.

నార్త్ ఇండియా బ్రాహ్మణ సంగీత్ తరుపున రాఘవేంద్ర మిశ్రా మాట్లాడుతూ, గౌరవనీయులైన భారతీయ జనతా పార్టీ రాజ్యసభ ఎంపీ జీవీఎల్ నరసింహారావు ఈ రోజు నగరాన్ని ప్రత్యేకంగా అభివృద్ధి చేస్తున్నారు! రానున్న రోజుల్లో విశాఖపట్నం పార్లమెంట్ నియోజకవర్గం నుంచి లోక్‌సభకు జరిగే ఎన్నికల్లో గౌరవనీయులు పోటీ చేస్తారని, అందరూ ఆయనకు మద్దతుగా నిలిచి బ్రాహ్మణ కుటుంబాన్ని కాపాడాలని ఆయన ప్రజలను కోరారు! చివరగా, రాఘవేంద్ర మిశ్రా మరియు సీనియర్ హిందీ పాత్రికేయుడు కె.వి. శర్మ శాలువా కప్పి జ్ఞాపికతో సత్కరించారు.

## బీచ్‌రోడ్డులో మరమ్మత్తులు చేపట్టేందుకు మేయర్ ఆదేశం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖలో ప్రతిష్టాత్మక జి-20 సదస్సు నేపథ్యంలో నగర సుందరీకరణపై అధికారులు దృష్టి సారించాలని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. సోమవారం ఆమె బీచ్ రోడ్ లోని వరుణ్ బీచ్ పార్క్ తదితర ప్రాంతాలలో జివిఎంసి ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ మార్చి నెలలో జి-20 సదస్సు జరుగుతున్నందున నోవాటెల్ హొటల్‌లో

## భవన నిర్మాణ కార్మికులకు వీఐపీ హోదా కల్పిస్తున్న మోదీ



అసలు ఇలాంటి ఆలోచనలు ప్రధాని మోదీకి ఎలా వస్తాయో తెలియదు, ఎవరికి ఎప్పుడు ఎంత గౌరవం ఇవ్వాలో బహుశా ప్రధాని మోదీకి తెలిసినంతగా ఎవరికీ తెలియదేమో. మరో 5 రోజులలో జరగనున్న రిపబ్లిక్ డే వేడుకలలో... ప్రస్తుతం కొత్త పార్లమెంట్ భవనాన్ని నిర్మిస్తున్న భవన నిర్మాణ కార్మికులు, మేస్త్రీలు, సామాన్లు తీసుకువచ్చే ఆటో, లారీల డ్రైవర్లకు, రిక్షా పుల్లర్లకు ఉన్నత గౌరవం ఇచ్చి వారిని వచ్చే రిపబ్లిక్ డే ఉత్సవాలలో ముందు వరుసలో కూర్చోబెట్టనున్నారు. పార్లమెంట్ భవన నిర్మాణంలో పాలుపంచుకుంటున్న కార్మికులందరికీ వీఐపీ హోదా ఇచ్చి రిపబ్లిక్ డే వేడుకలలో గొప్ప ప్రాధాన్యత కల్పించనున్నారు.

ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ
వధూవరుల వివాహ పరిచయ వేదిక
తేదీ:29 జనవరి 2023
ఉదయం 8గంటల నుండి.
వేదిక: సంస్కృత పాఠశాల
శాఖ వీధి, గూడ్స్ షెడ్ వద్ద , అనకాపల్లి, అనకాపల్లి జిల్లా.
అన్ని వయసుల వారికి తగిన
సుమారు 500మంది వధూవరుల వివరములు కలవు.
ఒక సారి రిజిస్ట్రేషన్ చేయండి
వివాహం కుదిరేవరకు సేవలు పొందండి.
ఆరేళ్ళలో 1200 పైగా వివాహాలు జరిగిన విజయవంతమైన వివాహ వేదిక
జనహిత మ్యాట్రిమొనీ
విశాఖపట్నం.
ఫోన్లు: అమలాపురం: 85558 06336 హరి.
విశాఖపట్నం: 9393949345,
కాకినాడ: 99494 13661 కె.బి. రామారావు &
7013128088. ఆర్‌విటి సత్యనారాయణ
విశాఖపట్నం ఆఫీస్
విశాలాక్షి: 7382962196
8054841293 కె.వి.శర్మ

(మొదటి పేజీ తరువాయిలు)

### రోడ్లు భవనాల శాఖపై పంచాయితీ పురపాలక గిరిజన సంక్షేమాధికారులతో జగన్ సమీక్ష

ప్రభుత్వ శాఖలో నాడు-నేడు శీర్షిక కింద మనం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల ముందు ఉంచాలి. ఆయా ప్రభుత్వ శాఖల వెబ్‌సైట్లలో కూడా ఈ వివరాలు ఉంచాలి అని అధికారులకు సీఎం జగన్ సూచించారు.

**ఏపీసీఎం ఎంఎస్ యాప్ ప్రారంభం**

పట్టణాలు, నగరాల్లో ఎప్పటికప్పుడు రోడ్ల రిపేర్లను చేసేందుకు ఉద్దేశించిన ఏపీసీఎం ఎంఎస్ యాప్‌ను ఈ సమీక్షా సమావేశంలోనే సీఎం వైఎస్ జగన్ ప్రారంభించారు. స్థానిక ప్రజా ప్రతినిధులు, పౌరులు ఎవరైనా ఈ యాప్ ద్వారా రోడ్ల గురించి ఫిర్యాదు చేసే అవకాశం ఉంటుంది. అలాగే.. ఫోటోలను సైతం అప్‌లోడ్ చేసే అవకాశం ఉంది ఈ యాప్‌లో. జియో కోఆర్డినేట్స్‌తో పాటుగా ఫిర్యాదు నమోదుతో పాటు దీనిపై కమాండ్ కంట్రోల్ రూం కూడా ఏర్పాటు చేసింది ప్రభుత్వం. అలాగే.. ఫిర్యాదులను పరిగణనలోకి తీసుకుని వెంటనే చర్యలు చేపడతారు అధికారులు.

**రిపేర్ మాత్రమే కాదు..**

నాణ్యత మీద ప్రత్యేక దృష్టి పెట్టినప్పుడు ఏ సమస్యలు రావని సీఎం జగన్.. అధికారులతో అన్నారు. పట్టణాలు, నగరాలు ఎక్కడైనా సరే రోడ్ల మరమ్మతులు నాణ్యమైన ప్రమాణాలతో జరగాలని పేర్కొన్నారాయన. ఫలానా చోట రోడ్డు రిపేరు చేయాలని ఏపీసీఎం ఎంఎస్ ద్వారా ఫిర్యాదు అందితే.. 60 రోజుల్లో దాన్ని బాగు చేయాలి. ఈ లక్ష్యాన్ని తప్పనిసరిగా పాటించాలి. అంతేకాదు.. యాప్ పనితీరు, అందులో వస్తున్న ఫిర్యాదుల పరిష్కారంపై నిరంతరం సమీక్ష, పర్యవేక్షణ ఉండాలి. రోడ్ల మరమ్మతులపై అధికారులంతా ప్రత్యేక దృష్టిపెట్టాలి. కేవలం రిపేర్ మాత్రమే కాదు.. నాణ్యత మీదా ప్రత్యేక దృష్టి సారించాలి. రోడ్ల రిపేర్‌లో దీర్ఘకాలం నిలిచేలా టెక్నాలజీ సాయం తీసుకోండి. ఇకపైన కూడా రోడ్ల నిర్వహణలో గణనీయమైన మార్పులు రావాలని సీఎం జగన్ అధికారుల వద్ద ఆకాంక్షించారు.

## లైఫ్ సైన్సెస్ సజీవం, నిత్యనూతనం

సమస్యల పరిష్కారాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి చూపుతున్న ప్రత్యేక శ్రద్ధ అభినందించాల్సిన అవసరం ఉందన్నారు.

సదస్సు చైర్మన్ జి.పద్దయ్య సదస్సు ఆవశ్యకత, జెనిటిక్ రంగంలో జరుగుతున్న నూతన పరిశోధనలు, ఆవిష్కరణలను వివరించారు. ఇండియన్ సొసైటీ ఆఫ్ హ్యూమన్ జెనిటిక్స్ అద్యక్షుడు డాక్టర్ మోనిక్ బెనర్జీ మాట్లాడుతూ జినోమిక్స్ రంగంలో పరిశోధకుల సంఖ్య తక్కువగా ఉందని, దీని సంఖ్య పెరగాలన్నారు. ప్రశ్నించడం వలన నేర్చుకునే అవకాశం ఏర్పడుతుందన్నారు. వచ్చే సంవత్సరం వార్షిక సదస్సును అహ్మదాబాద్‌లో నిర్వహిస్తామన్నారు., కన్వీనర్ డాక్టర్ సుబ్రత చక్రవర్తి, వ్యవస్థాపక సభ్యులు కె.సి మల్హోత్ర, సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కె.శ్రీనివాస రావు, సదస్సు కన్వీనర్ ఆచార్య జి.సుధాకర్, అమెరికాకు చెందిన జాన్ బ్లాన్‌జారో, డాక్టర్ పి.పి రెడ్డి, జెఎన్‌యూ పూర్వ వీసీ డాక్టర్ రమేష్ బమిజాయ్ తదితరులు ప్రసంగించారు. అనంతరం సదస్సు ప్రత్యేక సంచికను ఆవిష్కరించారు.

## జీవో నంబర్ 1పై హైకోర్టు సీజే ఆగ్రహం

వ్యాఖ్యలు ? వెకేషన్ కోర్టు న్యాయమూర్తి డీఫాక్టో సీజేగా వ్యవహరిస్తున్నారంటూ సీజే ప్రశాంత్ మిశ్రా ఇవాళ మండిపడ్డారు.కేసును స్వీకరించడం ద్వారా వెకేషన్ కోర్టు సీజే స్థానాన్ని తక్కువ చేసిందన్నారు. ఇది కొనసాగడానికి అనుమతిస్తే ప్రతి వెకేషన్ న్యాయమూర్తి సీజే అవుతారంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ప్రతీ అంశం మూలాల్లోకి వెళ్లకుండా పక్కనబెడితే ఇబ్బందులు తప్పవన్నారు. హైకోర్టులోని ప్రతి వెకేషన్ కోర్ట్ ఏదైనా విషయాన్ని తీసుకుంటుందని, దాని ఫలితం ఏంటన్నది ముఖ్యమన్నారు. ఆ రోజు ఏం జరిగిందో, ఎలా జరిగిందో అన్నీ తనకు తెలుసన్నారు. ఏమి జరుగుతుందో తనకు తెలియదని అనుకోవద్దన్నారు. ఈ కోర్టు ప్రధాన న్యాయమూర్తిగా ఉండే అధికారాలపై తనకు పూర్తి పట్టు ఉందన్నారు. పిటిషనర్ (రామకృష్ణ) ఏమైనా ధర్నా చేశారా, హైకోర్టు తీర్పు పిటిషనర్ కు కూడా ప్రయోజనం చేకూర్చకపోతే అత్యవసరం ఎలా అవుతుందన్నారు. లంచ్ మోషన్ చేపట్టాల్సిన అత్యవసరం ఏమిటన్నారు. గత 10 రోజులలో మీరు ఏదైనా ధర్నా చేశారా అని సీజే.. పిటిషనర్ ను ప్రశ్నించారు. మీకు అత్యవసరం లేకపోతే లంచ్ మోషన్‌ను ఎందుకు చేపట్టాలని ప్రశ్నించారు.

### 75వ సంక్రాంతి సంగీత నృత్యోత్సవాలలో భాగంగా సంగీత విద్వత్సభ



**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** సంగీత విద్వత్సభ, కాకినాడ వారి 75వ సంక్రాంతి సంగీత నృత్యోత్సవాలలో భాగంగా 22.1.23 న సూర్యకళా మందిరంలో మొదట కీ.శే. బాదం మాధవరావు సంతాప సభ జరిగింది. వారికి సంగీత విద్వత్సభ సభ్యులు శ్రద్ధాంజలి ఘటించారు. తరువాత సాయంత్రం తమిళనాడు ప్రభుత్వ సంగీత కళాశాల ప్రధానాధికారి, 'స్వరగాన లయ భూపతి', 'సంగీత కళా విపంచి' శ్రీ తోప్పూర్ సాయిరాం, చెన్నై, వారి గాత్ర కచేరి అద్భుతంగా జరిగింది. వీరు మోహన రాగంలో 'నను పాలింప', పంతువరాళి రాగంలో 'శంభో మహాదేవ', కన్నడ గౌళ రాగంలో 'ఓర చూపు చూసెది న్యాయమా' మొదలైన కీర్తనలు గానం చేసి ఆహుతులను మైమరపించారు. వారికి వయొలిన్ పై మహాదాసు శ్యాం నీలాద్రిరావు, మృదంగం పై మహాదాసు ఏడుకొండలు, ఘటం పై సరస్వతుల హనుమంతరావు చక్కటి సహకారాన్ని అందించారు. నారాయణం మురళి, ఆర్. ఏ. రావు, వక్కలంక రామకృష్ణ, శ్రీమతి హిమబిందు, చావలి సూర్యకుమారి, కొమ్మిరెడ్డి రామ నరసింహారావు నల్లమిల్లి మణిబాబు, మంతెన కృష్ణంరాజు మొ. హాజరైనారు. ఈ కార్యక్రమం నారాయణం మురళి, నారాయణం హిమబిందు, ఎన్.సి.ఎస్. గ్రూప్ ఆఫ్ కంపెనీస్, కాకినాడ, వారి సౌజన్యంతో జరిగింది. 23.1.23 కార్యక్రమం సవిత శ్రీరాం, చెన్నై, గాత్రం.

# గణతంత్ర దినోత్సవాన్ని విజయవంతం చేయాలి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** గురువారం జరిగే గణతంత్ర దినోత్సవాన్ని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో స్పందనకు ముందు అన్ని శాఖల అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆయా శాఖల అధికారులు వారికి ఇచ్చిన పనులను తు.చ. తప్పకుండా చేయాలన్నారు. ఆయా శాఖల పథకాలను శకటాలు, స్టాల్స్ ద్వారా ప్రజలందరికీ తెలియజేసేలా చక్కగా అలంకరించాలన్నారు. వారి సిబ్బంది క్రమశిక్షణతో వ్యవహరించేలా చర్యలు తీసుకోవాలన్నారు.

**26 వ తేదీ నుండి ప్లాస్టిక్ బ్యానర్లు నిషేధం**

ఈనెల 26 వ తేదీ గణతంత్ర దినోత్సవం నుండి ప్లాస్టిక్ బ్యానర్ లను ప్రభుత్వం వారు నిషేధిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. దీన్ని దృష్టిలో పెట్టుకొని సంబంధిత అధికారులు అందరూ ప్లాస్టిక్ బ్యానర్లు ముద్రించకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు.

**ఈరోజు స్పందన కార్యక్రమానికి 191 అర్జీలు**

సోమవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో ఆయన ప్రజల నుండి దరఖాస్తులు ఫిర్యాదులు స్వీకరించారు. జిల్లా రెవెన్యూ అధికారి పి. వెంకటరమణ, ఎస్ డిసి అనిత దరఖాస్తులు స్వీకరించారు. డిఆర్‌ఓ వికలాంగుల వద్దకు వెళ్లి దరఖాస్తులు స్వీకరించారు. ఈరోజు స్పందన కార్యక్రమానికి 111 అర్జీలు వచ్చాయి.

# ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు



**ఆరిలోవ, (విశాఖ సమాచారమ్):** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలు 12 వ వార్డు పెదగదిలి లో 9,10,11,12,13 వార్డు ల నాయకుల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విశాఖ తూర్పునియోజకవర్గం శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు పాల్గొన్నారు. అనంతరం కేక్ కట్ చేసి నారా లోకేష్ కీ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యువగాళం పేరుతొ 400 రోజులు 4000 కిలోమీటర్లు కుప్పం నుండి ఇచ్చాపురం వరకు పాదయాత్ర లో భాగంగా ప్రజల సమస్యలు అడిగి తెలుసుకోవటానికి ముహూర్తం ఈనెల 27 న నిర్ణయం తీసుకుంటే ఈ తుగ్లక్ ప్రభుత్వనికి వణుకు పుట్టి పాదయాత్ర కు అనుమతి ఇవ్వకుండా ఆంక్షలు విధించడం దారుణమన్నారు. అప్పటి బ్రిటిష్ పాలనలోనే ఇలాంటి చీకటి జీవో లో లేవని ఈ ప్రభుత్వం తో పోల్చుకుంటే అప్పటి ప్రభుత్వం మెలనిపిస్తుంది అని ఎమ్మెల్యే వెలగపూడి వాపోయారు. జీవో నెంబర్ 1. పెట్టటం దారుణమాని గతం లో వైయస్ రాజశేఖర్ రెడ్డి, తరువాత జగన్, షర్మిల విరంతా పాదయాత్ర చేసినవారెనని అప్పుడు లేని ఆంక్షలు ఇప్పుడెలా పెట్టతారా అని ప్రశ్నించారు. ఏది ఏమైనా పాదయాత్ర జరిగి తీరుతుందన్నారు. అనంతరం 9 వ వార్డు ఇంచార్జ్ బుడుమూరి గోవింద్, 12 వ వార్డు ఇంచార్జి ఒమ్మి అప్పలరాజు,10 వ వార్డు కార్పొరేటర్ మద్దిల రామలక్ష్మి రాజశేఖర్, 11 వ వార్డు అధ్యక్షులు ముగడ రాజారావు,13 వ వార్డు యువత అధ్యక్షులు బాల స్వామి మాట్లాడుతూ ప్రజల అండదండలు తెలుగుదేశం పార్టీ కీ ఉన్నాయని ఇప్పటి ప్రభుత్వం పనితీరు చూసి ప్రజలు విసిగిపోయమన్నారు. చెత్తకు పన్ను వేసిన ప్రభుత్వాన్ని చెత్త ప్రభుత్వం అని ఏద్దేవా చేసారు. ఈ కార్యక్రమం లో తూర్పునియోజకవర్గం నాయకులు కార్యకర్తలు, మహిళా లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు . అనంతరం ప్రజలకు, స్వీట్స్, కూల్ డ్రింక్స్, టీ అందించారు.

మంగళవారం 24-01-2023
శుభకృత్ నామ సంవత్సరము
ఉత్తరాయణం శిశిర ఋతువు
పుష్య మాసం

తిథి : శు. తదియ రా. 08.36
నక్షత్రం : శతభిషం తె. 03.28
వర్జ్యం : ఉ. 11.36 ల 01.06 వ



సమస్యలతో సతమతమవడం కంటే సాధకుల సహాయం కోరుట మేలు.
బ్రహ్మశ్రీ హనుమద్దాస్ స్వామీజీ గారు ప్రస్తుతం చెన్నైలో ఉన్నారు.
సెల్ : 9440537607


### ఆరిలోవ సీఐ ను కలసిన బోని శ్రీనివాసరావు



**ఆరిలోవ, (విశాఖ సమాచారమ్):** ఆరిలోవ సీఐ గా బాధ్యతలు స్వీకరించిన సోమ శేఖర్ ను 11వ వార్డు వైసిపి యువ నాయకులు, బీసీ సెల్ వార్డు అధ్యక్షులు బోని శ్రీనివాసరావు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి అభినందించారు . అనంతరం ఆరిలోవలో ఆకతాయిల చేస్తున్న ఆగడాల గురించి వివరించారు. పలుచోట్ల రోడ్లపై మద్యం సేవిస్తూ ప్రజలకు ఇబ్బంది కలిగిస్తున్నారని పేర్కొన్నారు. ఆయనతోపాటు కోడి బోయిన బంగారు రాజు, దువ్వి అశోక్, ధూళి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# 31న జిల్లా సమీక్ష సమావేశం

**విజయనగరం:** జిల్లా సమీక్ష సమావేశం జనవరి 31న జిల్లా ఇన్ ఛార్జి మంత్రి, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ బూడి ముత్యాల నాయుడు అధ్యక్షతన జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఏ.సూర్యకుమారి తెలిపారు. ఆరోజు ఉదయం 10.30 గంటలకు కలెక్టర్ కార్యాలయ ఆడిటోరియంలో జరగనున్నట్లు వెల్లడించారు.

ధాన్యం సేకరణ, గృహనిర్మాణం, వైద్య ఆరోగ్యం, తాగునీటి సరఫరా, సంక్షేమ పథకాలు - డి.ఆర్.డి.ఏ., వ్యవసాయం, పశు సంవర్ధకశాఖ, మహిళా శిశు సంక్షేమ, ఉపాధిహామీ, జలవనరులు, విద్య, గడపగడపకు మన ప్రభుత్వం తదితర అంశాలపై ఈ సమావేశంలో చర్చించడం జరుగుతుందని పేర్కొన్నారు.

# డాక్టర్ సలహాలు

**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** గర్భాశయ క్యాన్సర్ అవగాహన నెల సందర్భంగా

1) గర్భాశయ క్యాన్సర్ అంటే ఏమిటి?

గర్భాశయం యొక్క దిగువ భాగం, ఇక్కడ అది యోనిని కలుస్తుంది . గర్భాశయ క్యాన్సర్ (గర్భాశయ క్యాన్సర్) గర్భాశయంలోని సాధారణ కణాలు అసాధారణ కణాలుగా మారినప్పుడు మరియు నియంత్రణ లేకుండా పెరుగుతాయి. గర్భాశయ క్యాన్సర్‌ను కనుగొని, ముందుగానే చికిత్స పొందిన చాలా మంది వ్యక్తులు చాలా బాగా ఉంటారు .

2) గర్భాశయ క్యాన్సర్ యొక్క లక్షణాలు ఏమిటి?

సర్వికల్ క్యాన్సర్ మొదట ఎటువంటి లక్షణాలను కలిగి ఉండకపోవచ్చు. ఇది లక్షణాలను కలిగించినప్పుడు, ఇది సంభవించే యోని రక్తస్రావం కలిగిస్తుంది:

ఋతు చక్రాల మధ్య (మీకు రుతుక్రమం లేనప్పుడు రక్తస్రావం జరుగుతుంది)

సెక్స్ తర్వాత

మెనోపాజ్ తర్వాత

ఈ లక్షణాలు క్యాన్సర్ లేని పరిస్థితుల వల్ల కూడా సంభవించవచ్చు. కానీ ఈ సమయంలో మీకు యోని రక్తస్రావం ఉంటే, మీ డాక్టర్ కు చెప్పండి.

3) గర్భాశయ క్యాన్సర్‌కు పరీక్ష ఉందా?

అవును. గర్భాశయ క్యాన్సర్ కోసం పరీక్షించడానికి పాప్ పరీక్ష ("పాప్ స్మెర్" అని కూడా పిలుస్తారు) ఉపయోగించబడుతుంది. వైద్యులు కొన్నిసార్లు "హ్యూమన్ పాపిల్లోమావైరస్" అనే వైరస్ కోసం పరీక్ష కూడా చేస్తారు. HPV ఒక వ్యక్తి యొక్క గర్భాశయ క్యాన్సర్ ప్రమాదాన్ని పెంచుతుంది.

ఈ పరీక్షల కోసం, మీ డాక్టర్ స్పెక్యులమ్ అనే పరికరాన్ని ఉపయోగించి మీ యోని లోపల చూస్తారు. అప్పుడు వారు గర్భాశయం నుండి ద్రవాన్ని సేకరించడానికి చిన్న బ్రష్‌ను ఉపయోగిస్తారు. పాప్ పరీక్ష కోసం, కణాలు అసాధారణంగా ఉన్నాయో లేదో తెలుసుకోవడానికి డాక్టర్ మైక్రోస్కోప్‌లో ద్రవాన్ని చూస్తారు. %పూం% పరీక్ష కోసం, వైరస్ కోసం తనిఖీ చేయడానికి ద్రవం ప్రయోగశాలలో పరీక్షించబడుతుంది. మీ వయస్సు మరియు మీరు గతంలో చేసిన ఏదైనా పరీక్షపై ఆధారపడి, డాక్టర్ కేవలం



పాప్ పరీక్ష, కేవలం %పూం% పరీక్ష లేదా రెండింటినీ చేయవచ్చు.

పరీక్ష ఫలితాలు అసాధారణంగా ఉంటే, డాక్టర్ బయాప్సీ అనే పరీక్షను అనుసరిస్తారు. బయాప్సీ సమయంలో, డాక్టర్ గర్భాశయం నుండి అసాధారణంగా కనిపించే కణజాలం యొక్క చిన్న భాగాన్ని తొలగిస్తారు. బయాప్సీ సమయంలో గర్భాశయాన్ని మెరుగ్గా చూడడానికి, డాక్టర్ "కోల్‌పోస్కోప్" అని పిలిచే మాగ్నిఫైయింగ్ లెన్స్‌ను ఉపయోగిస్తాడు.

వైద్యులు కొన్నిసార్లు గర్భాశయంలో క్యాన్సర్ లేని కణాలను కనుగొంటారు, కానీ అసాధారణమైనవి మరియు క్యాన్సర్‌గా మారే అవకాశం ఎక్కువగా ఉంటుంది. మీరు ఈ "ప్రీక్యాన్సర్" కణాలను కలిగి ఉన్నట్లయితే, మీ వైద్యుడు "ప్రీక్యాన్సర్" కణాలు క్యాన్సర్‌గా మారకుండా నిరోధించడానికి వాటిని తీసివేయవచ్చు. లేదా అవి మారుతున్నాయో లేదో తెలుసుకోవడానికి వారు కాలక్రమేణా ఈ కణాలను దగ్గరగా చూడవచ్చు.

4)గర్భాశయ క్యాన్సర్ స్టేజింగ్ అంటే ఏమిటి?

క్యాన్సర్ స్టేజింగ్ అనేది క్యాన్సర్ ఎంతవరకు వ్యాపించిందో వైద్యులు కనుగొనే మార్గం.

మీకు సరైన చికిత్స మీ క్యాన్సర్ దశ, మీ వయస్సు మరియు ఇతర ఆరోగ్య సమస్యలపై చాలా ఆధారపడి ఉంటుంది. మీరు భవిష్యత్తులో గర్భవతి కావాలనుకుంటున్నారా అనే దానిపై కూడా మీ చికిత్స ఆధారపడి ఉంటుంది.

5) గర్భాశయ క్యాన్సర్‌కు ఎలా చికిత్స చేస్తారు?

సర్వికల్ క్యాన్సర్‌ను వివిధ మార్గాల్లో చికిత్స చేయవచ్చు. వీటితో పాటు:

శస్త్రచికిత్స-గర్భాశయ క్యాన్సర్‌కు సంబంధించిన కొన్ని సందర్భాల్లో క్యాన్సర్‌ను తొలగించడానికి శస్త్రచికిత్సతో చికిత్స చేస్తారు. వివిధ రకాల శస్త్రచికిత్సలు వీటిని కలిగి ఉంటాయి:

గర్భాశయం, గర్భాశయం మరియు యోని ఎగువ భాగాన్ని తొలగించడం - దీనిని "రాడికల్ హిస్టెరెక్టమీ" అంటారు .

సెర్విక్స్ మొత్తం లేదా కొంత భాగాన్ని తొలగించడం కానీ గర్భాశయాన్ని స్థానంలో ఉంచడం - ఈ రకమైన శస్త్రచికిత్స ప్రత్యేక పరిస్థితుల్లో మాత్రమే చేయబడుతుంది.

రేడియేషన్ థెరపీ-రేడియేషన్ క్యాన్సర్ కణాలను చంపుతుంది.

కీమోథెరపీ-కెమోథెరపీ అనేది క్యాన్సర్ కణాలను చంపే లేదా వాటిని పెరగకుండా చేసే మందులకు వైద్య పదం. గర్భాశయ క్యాన్సర్‌తో బాధపడుతున్న వ్యక్తులు సాధారణంగా రేడియేషన్ థెరపీ సమయంలోనే కీమోథెరపీని అందుకుంటారు.

6) నేను ఒక రోజు గర్భవతిని పొందాలనుకుంటే?

గర్భాశయ క్యాన్సర్‌కు చికిత్స పొందిన తర్వాత మీరు గర్భవతిని పొందగలుగుతారు, మీకు ఏ చికిత్స ఉంది. మీరు గర్భవతి కావాలనుకుంటే, మీ వైద్యుడు సాధారణంగా మీరు ప్రయత్నించడం ప్రారంభించే ముందు చికిత్స పూర్తి చేసిన తర్వాత 6 నుండి 12 నెలల వరకు వేచి ఉండమని అడుగుతారు. ఎందుకంటే మీ శరీరం కోలుకోవడానికి సమయం కావాలి.

మీకు గర్భాశయ శస్త్రచికిత్స లేదా కొన్ని రకాల రేడియేషన్ లేదా కీమోథెరపీ ఉంటే, ఆ తర్వాత గర్భం ధరించడం సాధ్యం కాదు. మీరు ఈ చికిత్సలలో ఒకదానిని కలిగి ఉండవలసి వస్తే, భవిష్యత్తులో మీ కుటుంబాన్ని పెంచుకోవడానికి ఇతర ఎంపికల గురించి మీ డాక్టర్ మీతో మాట్లాడవచ్చు.

7)చికిత్స తర్వాత ఏమి జరుగుతుంది?

చికిత్స తర్వాత, క్యాన్సర్ తిరిగి వస్తుందో లేదో తెలుసుకోవడానికి మీరు ప్రతిసారీ తనిఖీ చేయబడతారు. తదుపరి పరీక్షలలో పరీక్షలు మరియు పాప్ పరీక్షలు ఉంటాయి. కొన్నిసార్లు X- కిరణాలు మరియు ఇతర ఇమేజింగ్ అధ్యయనాలు ఉపయోగించవచ్చు.

8)క్యాన్సర్ తిరిగి వచ్చినా లేదా వ్యాపించినా ఏమి జరుగుతుంది?

క్యాన్సర్ తిరిగి వచ్చినా లేదా వ్యాపించినా, మీరు మరిన్ని శస్త్రచికిత్సలు, రేడియేషన్ లేదా కీమోథెరపీని కలిగి ఉండవచ్చు.

9) నేను ఇంకా ఏమి చేయాలి?

సందర్శనలు మరియు పరీక్షల గురించి మీ డాక్టర్ సూచనలన్నింటినీ పాటించడం చాలా ముఖ్యం. చికిత్స సమయంలో మీకు ఏవైనా దుష్ప్రభావాలు లేదా సమస్యల గురించి మీ వైద్యునితో మాట్లాడటం కూడా చాలా ముఖ్యం.

గర్భాశయ క్యాన్సర్‌కు చికిత్స పొందడం అనేది అనేక ఎంపికలను కలిగి ఉంటుంది, ఏ రకమైన శస్త్రచికిత్స చేయాలి.

చికిత్స గురించి మీరు ఎలా భావిస్తున్నారో ఎల్లప్పుడూ మీ వైద్యులకు తెలియజేయండి. మీకు చికిత్స అందించబడినప్పుడు, అడగండి:

ఈ చికిత్స యొక్క ప్రయోజనాలు ఏమిటి? ఇది నాకు ఎక్కువ కాలం జీవించడంలో సహాయపడే అవకాశం ఉందా? ఇది లక్షణాలను తగ్గిస్తుందా లేదా నివారిస్తుందా?

ఈ చికిత్స యొక్క ప్రతికూలతలు ఏమిటి?

ఈ చికిత్స కాకుండా ఇతర ఎంపికలు ఉన్నాయా?

నాకు ఈ చికిత్స లేకపోతే ఏమి జరుగుతుంది?

10) గర్భాశయ క్యాన్సర్‌ను నివారించవచ్చా?

అనేక సందర్భాల్లో, అవును. దాదాపు అన్ని గర్భాశయ క్యాన్సర్ HPV (హ్యూమన్ పాపిల్లోమావైరస్) అనే వైరస్ వల్ల సంభవిస్తుంది, ఇది చర్మం నుండి చర్మానికి సంపర్కం మరియు సెక్స్ ద్వారా వ్యాపిస్తుంది. ప్రజలు HPV బారిన పడకుండా నిరోధించే టీకాలు ఇప్పుడు అందుబాటులో ఉన్నాయి. మీరు HPV వ్యాక్సిన్‌ని ఎప్పుడు తీసుకోవాలో మీ వైద్యుడిని అడగండి. ఈ టీకా మగ మరియు ఆడ ఇద్దరికీ అందుబాటులో ఉంది. ఒక వ్యక్తి శృంగారం ప్రారంభించే ముందు దానిని పొందినట్లయితే ఇది ఉత్తమంగా పని చేస్తుంది, కానీ మీరు ఇప్పటికే సెక్స్ కలిగి ఉంటే కూడా ఇది సహాయపడుతుంది. అలాగే, ప్రీక్యాన్సర్ కణాలకు చికిత్స చేయడం వల్ల అవి గర్భాశయ క్యాన్సర్‌గా మారకుండా నిరోధించవచ్చు.

విశాఖ సమాచారమ్
మంగళవారం 24-01-2023

## సత్సాంగత్యం

ఒకసారి ఒక వేటగాడు వేటకు వెళ్ళాడు, ఎర దొరకలేదు, అలసిపోయి ఒక చెట్టు కింద పడుకున్నాడు.

గాలి వేగం ఎక్కువగా ఉండి కొమ్మల కదలిక కారణంగా చెట్టు నీడ తక్కువ అవుతోంది. అప్పుడే అక్కడ నుండి ఒక అందమైన హంస ఎగురుతూ ఆ పేదవాడు కలత చెందుతున్నాడని అతని పై ఎండ వస్తోంది అని గమనించి ఆ చెట్టు యొక్క కొమ్మపై రెక్కలు తెరచి కూర్చుంది.

వేటగాడు ఆ హంస యొక్క నీడలో హాయిగా నిద్రపోయేలా చేసింది.

కొంత సమయం తరువాత వేటగాడు నిద్రిస్తున్నప్పుడు,

ఒక కాకి వచ్చి అదే కొమ్మపై కూర్చుని, ఇటు అటు చూసి ఎటువంటి ఆలోచన లేకుండా, అతని మీద రెట్ట వేసి ఎగిరిపోయింది.

అప్పుడు ఆ వేటగాడు లేచి ఇటు అటు కోపంగా చూసి వెంటనే విల్లు తీసి ఎదురుగా కనిపించిన హంసను చంపేసాడు.

హంస కింద పడి చనిపోతూ, ఇలా అన్నది.

నేను నీకు సేవ చేస్తున్నాను, నీకు నీడ ఇస్తున్నాను, నీవు నన్ను చంపావు.. ఇందులో నా తప్పు ఏమిటి.. అని.

అప్పుడు వేటగాడు ఇలా అన్నాడు.

నీవు ఉన్నత కుటుంబంలో జన్మించావు, నీ ఆలోచనలు నీ శరీరంలాగే అందంగా ఉన్నాయి, నీ ఆచారాలు స్వచ్ఛమైనవి, నాకు సేవ చేయాలనే మంచి ఉద్దేశ్యంతోనే ఉన్నావు. కానీ నీవు ఒక్క పొరపాటు చేసావు, కాకి వచ్చి నీతో కూర్చున్నప్పుడు, వెంటనే నీవు ఎగిరిపోయి ఉండాల్సింది. ఆ దుష్ట కాకి సాంగత్యం క్షణ కాలమే అయినా నిన్ను మరణ ద్వారం వద్దకు తీసుకువెళ్ళింది.

అందుకే మన పూర్వీకులు, పెద్దలు ఎల్లప్పుడూ చెపుతుంటారు మంచి సత్సాంగత్యం లోనే వుండమని.

## నిర్దిష్ట లక్ష్యంతో ముందుకు సాగాలి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశ్వవిద్యాలయంలో చేరిన తొలిరోజు నుంచి భవిష్యత్తులో సాధించాల్సిన నిర్దిష్ట లక్ష్యం ఏర్పరచుకుని దానిని చేరుకునే దిశగా ముందుకు సాగాలని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. సోమవారం ఉదయం ఏయూ ఫార్మసీ కళాశాల విద్యార్థుల స్వాగత సభలో విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా వీసీ ప్రసాద రెడ్డి మాట్లాడుతూ ప్రశ్నించే తత్వాన్ని కలగి ఉండాలని, తద్వారా జ్ఞానాన్ని వృద్ధి చేసుకోవడం సాధ్యపడుతుందన్నారు. విభిన్న రంగాలలో విజేతలుగా నిలచిన వారి విజయ గాథలను చదవాలని సూచించారు. విజయం సాధించడంలో వారి ప్రయాణం, ఎదురైన సంఘటనలు వంటివి తెలుసుకోవాలన్నారు. ఆన్‌లైన్ కోర్సులను వీలయినన్ని చేయడానికి ఆసక్తి చూపాలన్నారు. పరిశోధకులుగా మారాలని, దీనికి అవసరమైన నైపుణ్యాలను అందింపుచ్చుకోవాలన్నారు. ప్రతీ విద్యార్థి తన సామర్ధ్యాలను ముందుగా తెలుసుకునే ప్రయత్నం చేయాలని సూచించారు. భవిష్యత్ తరాలకు ప్రతిభ, పనితీరే కొలమానాలుగా నిలుస్తాయన్నారు. విజనాయినిక ప్రణాళిక అవసరమని, దీనిని తయారుచేసుకోవడంలో విద్యార్థులు నిమగ్నం కావాలన్నారు.

ఏయూ ఫార్మసీ కళాశాల ఎందరో దిగ్గజాలను తీర్చిదిద్ది సమాజానికి అందించిందన్నారు. నేడు అనేక ఫార్మ పరిశ్రమల్లో ఏయూ పూర్వవిద్యార్థులు అత్యుత్తమ స్థానాలను అదిరోహించారన్నారు. విద్యార్థులకు అవసరమైన అన్ని వసతులను ఏయూ కల్పిస్తోందన్నారు. వీటిని సద్వినియోగం చేసుకుంటూ అత్యుత్తమ ప్రతిభా వంతులుగా మారాలన్నారు.

కార్యక్రమంలో ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య వై.రాజేంద్ర ప్రసాద్, ఆచార్య ఏ.కె.ఎం పవార్, ఈశ్వర్ కుమార్, గిరిజా శాస్త్రి, గిరిజా శంకర్, మురళీ కృష్ణ, శైలజ, అరుణ్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# స్పందన అర్జీలను కాలపరిమితిలోగా పరిష్కరించాలి

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** స్పందన కార్యక్రమం ద్వారా ప్రజల నుండి స్వీకరించిన అర్జీలను నిర్ణీత కాలపరిమితిలోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డా.ఎ .మల్లికార్జున అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో స్పందన దరఖాస్తుల పరిష్కారం పై అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్పందన కార్యక్రమానికి ముఖ్యమంత్రి అధిక ప్రాముఖ్యత ఇస్తున్నారన్నారు. దీనిపై జిల్లా అధికారులందరూ ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. పిటీషనర్లకు సమాధానం ఇచ్చే ముందు ఉన్నతాధికారులు క్షుణ్ణంగా పరిశీలించి ఖచ్చితమైన సమాచారాన్ని అర్జీదారునికి నిర్ణీత గడువులోగా అందించి, మరల అదే సమస్యపై అర్జీలు తిరిగి రాకుండా జాగ్రత్త వహించాలన్నారు. రీఓపెన్ పిటీషన్లు ఎందుకు వస్తున్నాయో చూసుకొని , పరిష్కారంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. మున్సిపల్ శాఖకు సంబంధించి వీధి లైట్లు, కుళాయి మంజూరు, చెత్త తరలింపు, ట్రేడ్ లైసెన్సు కొరకు అధికంగా అర్జీలు వస్తున్నందున వాటిని సంబంధిత అధికారులు



పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలన్నారు.

**ప్రతి ఉద్యోగికి ముఖ ఆధారిత హాజరు తప్పనిసరి :**

ప్రభుత్వ కార్యాలయాల్లో ఉద్యోగులందరూ ముఖ ఆధారిత హాజరు యాప్ నందు తమ వివరాలు నమోదు చేసుకొని, ప్రతి రోజు తప్పకుండా ఆ యాప్ నందు హాజరు వేయాలన్నారు. ప్రతి శాఖ విభాగాధిపతులు ఉద్యోగుల యొక్క హాజరు వివరాలను యాప్ నందు నమోదు చేసేటట్లు చూడాలని అన్నారు.

**ఉద్యోగుల ఆధార్ మార్పులు చేర్పులకు ప్రత్యేక కేంద్రం:**

ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులకు ఆధార్ లో మార్పులు చేర్పులు చేసుకోవటానికి కలక్టరేట్ నందు నేటి నుండి 3రోజులు ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నామని, సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆధార్ ప్రత్యేక డ్రైవ్ కేంద్రాన్ని జాయింట్ కలెక్టర్ కె.యస్.విశ్వనాథన్ ప్రారంభించారు.

ఈ నెల 25వ తేదిన జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని ప్రతి ప్రభుత్వ కార్యాలయం, విద్యాసంస్థలలో ఓటర్ల ప్రతిజ్ఞ తప్పక నిర్వహించాలని ఆదేశించారు.

రిపబ్లిక్ డే సందర్బంగా అవసరమైన ఏర్పాట్లు గావించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.

సంజీవని - డిస్ట్రిక్ట్ రిలీఫ్ ఫండ్ కు విరాళం ఇరవై ఐదు వేల రూపాయలు చెక్కును జిల్లా పరిషత్ కార్యాలయం తరపున ముఖ్య కార్యనిర్వహణ అధికారి శ్రీరామమూర్తి జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లికార్జునకు అందజేశారు.

సోమవారం స్పందన కార్యక్రమంలో 175 విజ్ఞప్తులు అందాయి.

ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి శ్రీనివాస మూర్తి, ఆర్డివో హుస్సేన్ సాహెబ్, మున్సిపల్ అధికారులు, పోలీస్ అధికారులు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా మంత్రి అమర్నాథ్ జన్మదిన వేడుకలు

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ జన్మదిన వేడుకలు మింది గ్రామంలో ఆదివారం అట్టహాసంగా జరిగాయి. అమర్నాథ్కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడానికి ఉమ్మడి విశాఖ జిల్లాల నలుమూలల నుంచి పార్టీ నాయకులు, అధికారులు, కార్యకర్తలు భారీ ఎత్తున తరలివచ్చారు. దీంతో ముందు గ్రామం అంతా జనసంద్రంగా మారిపోయింది. అమర్నాథ్ కు శుభాకాంక్షలు తెలియజేసేందుకు ఒక దశలో గంటకు పైగా సమయం పట్టిందంటే జనతాకిడి ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. కిక్కిరిసిన జనాన్ని అదుపు చేయటానికి పోలీసు సిబ్బంది వల్లకాలేదు. సింహాచల శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామిని, ఈస్ట్ పాయింట్ కాలనీ లోని షిరిడి సాయినాధుని దర్శించుకుని తన నివాసానికి చేరుకున్న అమర్నాథ్ కు తొలుత అనకాపల్లి నూకాంబిక ఆలయం నుంచి వచ్చిన పురోహితులు వేద ఆశీర్వచనం చేశారు. ఆలయ ఈవో చంద్రశేఖర్ మంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి సన్మానించారు. వీరితోపాటు దేవాదాయ శాఖ ఏసీ మహాలక్ష్మి నగేష్ కూడా మంత్రికి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్పొరేటర్ బర్కత్ ఆలీ తరపున వచ్చిన ముస్లిం పెద్దలు మంత్రి అమర్నాథ్ పేరిట ప్రార్థనలు జరిపారు. ఓంశాంతి



సోదరీమణులు మంత్రి అమర్నాథ్కు శుభాకాంక్షలు తెలియజేశారు.

ఇంకా మంత్రికి శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో విశాఖ ఎంపీ ఎం.వి.వి. సత్యనారాయణ, వైయస్సార్సీపి విశాఖ జిల్లా అధ్యక్షుడు పంచకర్ల రమేష్ బాబు, జిల్లా పరిషత్ ఛైర్ పర్సన్ సుభద్ర, గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, పెందుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే అదీప్ రాజు, అరకు ఎమ్మెల్యే చెట్టి ఫల్గుణుడు, నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్ గణేష్, తైనాల విజయకుమార్, వైసిపి ఉత్తర నియోజకవర్గం ఇంచార్జ్ కే.కే.రాజు, మాజీ ఎమ్మెల్యేలు తైనాల విజయకుమార్ తిప్పల గురుమూర్తి రెడ్డి, చింతలపూడి వెంకటరామయ్య, నగర



మేయర్ వెంకట హరి కుమారి డిప్యూటీ మేయర్ జియాని శ్రీధర్, జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ కంపా హనోక్, కార్పొరేటర్ బర్కత్ అలీ, బీసీ కమిషన్ నెంబర్ పక్కి దివాకర్, రవిరెడ్డి, ఎం.ఎస్.ఎం.ఈ డైరెక్టర్ నదియా, టి.ఎన్.టి.యు.సి. నాయకుడు మంత్రి రాజశేఖర్, చొక్కాకుల వెంకటరావు, మాజీ మంత్రి బాలరాజు, కోలా గురువులు, పేర్ల విజయచందర్, ద్రోణంరాజు శ్రీవాత్సవ, ఎకోహిరామా టైర్ల కంపెనీ అధికారులు, సిబ్బంది, జీవీఎంసీ అధికారులు, ఉద్యోగులు, ఏపీఐఐసి అధికారులు, రెవెన్యూ అధికారులు, పంచాయతీ శాఖ సిబ్బంది, విద్యాశాఖ అధికారులు, గ్రేటర్ విశాఖ నగరపాలక సంస్థకు చెందిన పలువురు కార్పొరేటర్లు, వివిధ మండలాల నుంచి వచ్చిన సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, పోలీస్ అధికారులు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, ఏపీఐడిసి చైర్ పర్సన్ పుణ్యశీల, వివిధ సచివాలయాల సిబ్బంది, పలువురు క్రీడాకారులు, ఉత్తరాంధ్ర జేఏసీ చైర్మన్ లజపతిరాయ్ తదితరులు ఉన్నారు.

# కేంద్ర నిధులు తెచ్చి గిరిజన ప్రాంతాలకు రోడ్లు వేయండి



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** జిల్లాలో గల గిరిజన ప్రాంతాలకు రోడ్లు వేసేందుకు కేంద్ర ప్రభుత్వ నిధులు తెప్పించాలని జిల్లా కలెక్టర్ ను జనసేన పార్టీ నాయకులు కోరారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఆ పార్టీ నాయకులు వంగల దాలి నాయుడు, రాజాన రాంబాబు, మండల శరత్ కుమార్ తదితరులు జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ను కలిసి పార్వతిపురం మన్యం జిల్లాలోని గిరిశిఖర, గిరి ప్రాంతాల రహదారులపై చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శాస్త్ర సాంకేతిక రంగాలు శరవేగంగా దూసుకుపోతున్న కాలంలో కూడా రోడ్డు సదుపాయం లేక అత్యవసర వైద్యం అందక, అభివృద్ధికి నోచుకోక జిల్లాలో గిరిజన గ్రామాలు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉంటున్నాయన్నారు. రోడ్లు వేస్తేనే అభివృద్ధి సాధ్యం అన్న విషయాన్ని గుర్తించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల నిధులను, అలాగే రిమోట్ ఏరియా ప్రోగ్రాం ( ఆర్.ఐ. ఏ.డి.పి)నిధులను తెప్పించి జిల్లాలో ఉన్న గిరిజన, గిరిశిఖరగిరి ప్రాంతాల గ్రామాలకు రోడ్డు సదుపాయం కల్పించాలన్నారు. జిల్లాల విభజన అనంతరం ఆ నిధులు జిల్లాకు ఆగిపోయినట్లు తెలిసింది అన్నారు. అలాగే గ్రామాల మధ్య లింక్ రోడ్లు ఏర్పాటు చేయాలన్నారు. ఫీడర్ అంబులెన్సులు విషయంలో మోనిటరింగ్ గాడిలో పెట్టాలన్నారు. జిల్లాలోని పూసునంది, జిమేసు, బెడ్డ, జోప్పంగి, తేగల పాడు, కుంతేసు, తినుకు, బడ్డిడి, గూనకల్లు, గొర్లిమ, జిండా, కేరంగి మిలియ కంచురు, శతాభి, కొటియా గ్రామాలు, గంజాయి భద్ర, దూళి భద్ర, మారయ్యపాడు, ఒడ్రుబంగి, శికరపాయ, కొండ బిన్నుడి, వాడబాయి, వామాసి, అడ్డంగి, జంగిడి భద్ర తదితర గ్రామాలకు రోడ్డు సదుపాయం కల్పించాలని కోరారు. గిరి ప్రాంతాలకు రోడ్డు సదుపాయం కల్పించి, డోలీలు బాధల నుండి విముక్తులను చేసి గిరిజన అభివృద్ధికి పాటుపడాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ స్పందిస్తూ నిధులు తప్పించేందుకు కృషి చేస్తామన్నారు.

# ఆర్టీవో కార్యాలయంలో ఉచిత కంటి పరీక్షలు




**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** రహదారి భద్రతా వారోత్సవాలు లో భాగంగా సోమవారం స్థానిక ఆర్. టి. ఓ. కార్యాలయంలో నేత్రాలయ కంటి ఆసుపత్రి వారి సహకారంతో ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షలలో 72 మంది ఆటో, టాక్సీ ,లారీ డ్రైవర్లను పరీక్షించి అవసరమైన మందులు, కంటి చుక్కలు ఇవ్వడం జరిగింది. 6 మందికి కంటి శస్త్ర చికిత్స చేయాల్సి ఉందని, వారికి ఉచితంగా శస్త్ర చికిత్స చేస్తామని ఆసుపత్రి యాజమాన్యం తెలిపింది. ఈ కార్యక్రమంలో ఆర్ టి ఓ వీర్రాజు, ఎం వి ఐ లు ప్రకాష్, మురళీ కృష్ణ, రాజన్న, శివరామ్ గోపాల్, శిరీష, కాశీ విశ్వనాథ్ లు పాల్గొన్నారు.

అలాగే జిల్లాలో అనకాపల్లి లో మురళీకృష్ణ , ఎలమంచిలి లో ప్రకాష్, పరవాడ లో రాజన్న, అచ్యుతపురం లో శివరామ్ గోపాల్, నర్సీపట్నం లో వెంకట రావు, చోడవరం లో కాశీ విశ్వనాథ్ లు, పాయకరావు పేట లో మూర్తి లు ఆటో, టాక్సీ, లారీ, స్కూల్ బస్ డ్రైవర్లకు రోడ్ భద్రతా నియమాలపై అవగాహన కలిపించి వారిచే రోడ్ భద్రతా నియమాలు పాటిస్తామని ప్రతిజ్ఞ చేయించారు.

# ఎట్టకేలకు లోకేష్ పాదయాత్రకు అనుమతి

**అమరావతి:** లోకేష్ పాదయాత్రకు ఎట్టకేలకు అనుమతి లభించింది. నిబంధనలకు లోబడి పాదయాత్ర సాగాలని చిత్తూరు జిల్లా ఎస్పీ రిషాంత్ రెడ్డి షరతులు విధించారు. పాద యాత్రలో రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయొద్దని సూచించారు. దీంతో పాదయాత్రకు నారా లోకేష్ ఏర్పాట్లు చేసుకుంటు న్నారు. జనవరి 27న నారా లోకేష్ పాదయాత్ర సందర్భంగా ఆయన షెడ్యూల్ ఖరారైంది. ఇందులో భాగంగా జనవరి 25వ తేదీ మధ్యాహ్నం ఎన్టీఆర్ ఘాట్ లో తాత ఎన్టీఆర్ సమాధికి లోకేష్ నివాళి అర్పిస్తారు. ఆ తర్వాత హైదరాబాద్ నుంచి కడప వెళ్తారు. అక్కడ అమీన్ పీర్ దర్గాను దర్శించుకుంటారు. అనంతరం కడపలోని చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేస్తారు.

జనవరి 25 రాత్రికి తిరుమల చేరుకుంటారు. రాత్రి అక్కడే నిద్ర చేసి 26వ తేదీ ఉదయం శ్రీవారిని దర్శించుకుంటారు. జనవరి 26 ఉదయం 10.30 గంటలకు తిరుమల నుంచి బయల్దేరి రోడ్డు మార్గంలో కుప్పం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ కు వెళ్తారు. 26వ తేదీ సాయంత్రంగా నారా నందమూరి కుటుంబ సభ్యులు కుప్పం వస్తారని తెలుస్తోంది. 27వ తేదీ నందమూరి నారా కుటుంబాల ఆశీస్సులు తీసుకున్నాక కుప్పం నుంచి లోకేష్ యువగళం పాదయాత్ర ప్రారంభమవుతుంది.టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పేరుతో ఏపీలో చేపట్టనున్న పాదయాత్రపై ప్రస్తుతం అందరి దృష్టి నెలకొంది. మరో నాలుగు రోజుల్లో అంటే జనవరి 27 నుంచి లోకేష్ పాదయాత్ర మొదలుకానుంది. టీడీపీ దీన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. చిత్తూరు జిల్లా కుప్పం నుంచి శ్రీకాకుళం జిల్లాలో ఇచ్చాపురం వరకు లోకేష్ పాదయాత్ర సాగనుంది. ఈ నేపథ్యంలో జనవరి 27న కుప్పంలో పాదయాత్ర ప్రారంభ కార్యక్రమానికి అటు నారా ఇటు నందమూరి కుటుంబాలు మొత్తం హాజరవుతాయని చెబుతున్నారు. దివంగత సీఎం ఎన్టీఆర్ కుమారులు కుమార్తెలు వారి సంతానమంతా వస్తారని అంటున్నారు.400 రోజులపాటు 4 వేల కిలోమీటర్ల మేర లోకేష్ పాదయాత్ర సాగనుంది. మొత్తం 125 నియోజకవర్గాలను కవర్ చేస్తూ సాగేలా ఇప్పటికే రూట్ మ్యాప్ ను సిద్ధం చేశారు. ఈ నేపథ్యంలో తన తండ్రి చంద్రబాబు ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పం నుంచి లోకేష్ పాదయాత్ర మొదలు కానుంది.ఈ నేపథ్యంలో జనవరి 23న లోకేష్ జన్మదినం కావడంతో టీడీపీ శ్రేణులు పెద్ద ఎత్తున సంబరాలు నిర్వహిస్తున్నాయి. సోషల్ మీడియాలో happybirthdaylokesh అనే హ్యాష్ట్యాగ్ ట్రెండ్ అవుతోంది. అలాగే మరో నాలుగు రోజుల్లో లోకేష్ పాదయాత్ర మొదలు కానున్న క్రమంలో యువగళం పేరుతో ప్రచార చిత్రాలు టీజర్లు ట్రైలర్లను అభిమానులు రూపొందించి సోషల్ మీడియాలో సందడి చేస్తున్నారు.

రాష్ట్ర వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో టీడీపీ నేతలు లోకేష్ జన్మదిన వేడుకలను నిర్వహిస్తున్నారు. అన్నదానాలు వస్త్రదానాల పంపిణీ చేపట్టారు. పలుచోట్ల అన్న క్యాంటీన్లను టీడీపీ నేతలు ప్రారంభించారు.

## విశాఖ జిల్లా పద్మశాలి సంఘం ప్రమాణ స్వీకారం



**ఆరిలోవ, (విశాఖ సమాచారమ్):** విశాఖ జిల్లా పద్మశాలి సంఘం నూతన అధ్యక్షుడిగా వానపల్లి ఈశ్వరరావు ఎన్నికైన సందర్భంగా రాష్ట్ర జాతీయ కులపెద్దలు సమక్షంలో విశాఖ శంకర మఠం పద్మశాలి భవనం వద్ద విశాఖ జిల్లా పద్మశాలి సంఘం నూతన సభ్యుల ప్రమాణ స్వీకారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విశాఖ నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, ఎమ్మెల్సీ వంశీకృష్ణ శ్రీనివాస్, వైసీపీ నార్త్ ఇన్చార్జ్ కేకే రాజు, రాజ్యసభ సభ్యులు జివిఎల్ నరసింహారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పద్మశాలిల సంఘం అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో అఖిల భారత పద్మశాలి సంగమ్ అధ్యక్షులు కంద గట్ల స్వామి, కోస్తాంధ్ర అధ్యక్షులు జీ.వి నాగేశ్వరరావు, ఆప్కో చెర్మన్ చిల్లపల్లి మోహన్ రావు, చేనేత రాష్ట్ర అధ్యక్షులు గంజి చిరంజీవి , నార్త్ ఇంచార్జ్ , భీమిలి ఇంచార్జ్, కొరాడ రాజుబాబు పాల్గొన్నారు.

# శంబర జాతరలో సంపూర్ణ మద్య నిషేధం అమలు చేయాలి





**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** పార్వతీపురం మన్యం జిల్లాలో శంబర జాతరలో సంపూర్ణ మద్య నిషేధం అమలు చేయాలని పార్వతీపురం మన్యం జిల్లా ఎడిషనల్ ఎస్పి డాక్టర్ ఓ.దిలీప్ కిరణ్ ను జనసేన పార్టీ నాయకులు కోరారు. జనసేన పార్టీ జిల్లా నాయకులు వంగల దాలినాయుడు, రాజాన రాంబాబు, సిరిపురపు గౌరీ శంకర్ తదితరులు జిల్లా ఎడిషనల్ ఎస్పీని కలిసి శంబర జాతరతో పాటు పార్వతీపురం మన్యం జిల్లాలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాలు పై చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శంబర జాతరలో నాటు సారాతో పాటు ప్రభుత్వ మద్యం దుకాణాల ద్వారా అమ్మకాలు చేసే మద్యం, బెల్ట్ షాపుల ద్వారా ఎక్కడబడితే అక్కడ విచ్చలవిడిగా అమ్మకాలు జరిగే అవకాశం ఉందన్నారు. దీనివలన మందుబాబులు, ఆకతాయిలు పూటుగా మద్యం సేవించి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడే అవకాశం ఉందన్నారు. కాబట్టి శంబర జాతరకు వచ్చే వేలాదిమంది మహిళలు, యువతులపై ఎటువంటి అఘాయిత్యాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తగా సంపూర్ణం మద్య నిషేధం అమలు చేయాలన్నారు. విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు జరగడం వలన, ఆకతాయిల వలన మందుబాబుల వలన, భక్తులు ఇబ్బంది పడే అవకాశాలు ఉన్నాయన్నారు. అలాగే రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రమాదం ఉందన్నారు. కాబట్టి ఇప్పటికే కొంతమంది అనధికారికంగా నాటు సారాతో పాటు ప్రభుత్వ మద్యాన్ని నిల్వ చేసి ఉండే అవకాశం ఉందని, వాటిపై దాడులు నిర్వహించాలన్నారు. అలాగే సంక్రాంతి రోజుల్లో పార్వతీపురం పట్టణంలోని ఫ్లైఓవర్ పై రోడ్డు ప్రమాదాలు జరిగాయని, రానున్న వేసవి కాలంలో జిల్లాలో రోడ్డు ప్రమాదాలు జరగకుండా తగు చర్యలు చేపట్టాలని కోరారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ నాటుసారా నిషేధంతో పాటు రోడ్డు ప్రమాదాల నివారణకు తగు చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.

# జీతాలపై ప్రశ్నించిన ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సర్కార్ కక్ష సాధింపు

**అమరావతి:** ఉద్యోగుల జీతాలపై ప్రశ్నించిన ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘంపై జగన్ సర్కార్ కక్ష సాధింపులకు దిగింది. సకాలంలో జీతాలు పెన్షన్లు చెల్లించడం లేదని, ఉద్యోగుల పెండింగ్ బకాయిలు ఇవ్వటం లేదని గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ కు ఫిర్యాదు చేయడంపై ప్రభుత్వం ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. నేరుగా గవర్నర్‌కు ఫిర్యాదు చేసిన ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు కేఆర్ సూర్యనారాయణకు సాధారణ పరిపాలన శాఖ (హెచ్ఆర్) నుంచి నోటీసులు జారీ చేశారు. ఉద్యోగుల సమస్యలపై ఫిర్యాదు చేయడానికి అనేక వేదికలు ఉండగా, గవర్నర్ వద్దకు ఎందుకు వెళ్లారంటూ నోటీసులిచ్చారు. క్రమశిక్షణా ఉల్లంఘన కింద ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘాన్ని ఎందుకు రద్దు చేయకూడదం టూ నోటీసులో పేర్కొంటూ.. వారం రోజుల్లోగా సమాధానం ఇవ్వాలంటూ నోటీసు జారీ చేశారు.కాగా ఈ నెల 19వ తేదీన జగన్ ప్రభుత్వంపై ఫిర్యాదు చేసేం దుకు రాజ్‌భవన్ కు ఏపీ ఉద్యోగ సం ఘాల నాయకులు వెళ్లారు. ఏపీ ఉద్యోగ సంఘాల అధ్యక్షుడు సూర్య నారాయణ, కార్యదర్శి భాస్కరరావు, జనరల్ సెక్రటరీ, వారితోపాటు మరో ఆరుగురు గురువారం ఉదయం రాజ్‌భవన్‌కు వెళ్లి గవర్నర్‌ను కలిసి ప్రభుత్వ ఉద్యోగుల ఆర్థిక ప్రయోజ నాలను ప్రభుత్వం సకాలంలో చెల్లిం చలేక పోతోందంటూ ఫిర్యాదు చేశారు. కోట్లాది రూపాయల బకాయిలు, పెన్షన్ల చెల్లింపుకు గవర్నర్ జోక్యం చేసుకోవాలని, లేకపోతే ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడతారని, ఇప్పటికే రాష్ట్రంలో ఉద్యోగుల పరిస్థితి చాలా దారుణంగా ఉందని.. 15వ తేదీ వరకు జీతాలు పడుతునే ఉంటాయని, పెన్షన్ల పరిస్థితి అలాగే ఉందని.. ఈ అంశాలన్ని గవర్నర్‌కు వివరించిన విషయం తెలిసిందే.

# నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారం కోసం జిల్లా కలెక్టర్‌తో ప్రత్యేక సమావేశం



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** పార్వతీపురం నియోజకవర్గం పరిధిలో గల గిరిజనుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ స్థానిక శాసనసభ్యులు అలజంగి జోగారావు ని ప్రత్యేకంగా కలెక్టర్ కార్యాలయం వద్ద కలుసుకుని తమ సమస్యలు పరిష్కరించే విధంగా చొరవ చూపాలని గిరిజనులు కోరడం జరిగినది. అలానే సవర బాషా విద్యా వాలంటీర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఎమ్మెల్యే జోగారావు ని సవర భాష విద్య వాలంటీర్లు కోరడం జరిగింది. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ఎమ్మెల్యేని కలిసి తమ సమస్యలు తెలియజేశారు. బకాయి వేతనాలు చెల్లించడంతో పాటు సవర భాష విద్య వాలంటీర్లను రెన్యువల్ చేయాలని కోరారు. ఈ విషయాన్ని ఐటీడీఏ పీవో, జిల్లా కలెక్టర్ల దృష్టికి తీసుకువెళ్లి సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చిన మేరకు వెంటనే ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ తో ప్రత్యేక సమావేశమై నియోజకవర్గంలో గల పలు సమస్యలతో పాటు పైన తన దృష్టికి వచ్చిన గిరిజనుల, విద్యా వాలంటీర్ల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కోరడం జరిగినది. వీటితో పాటుగా పలు అభివృద్ధి కార్యక్రమాలపై ప్రత్యేకంగా చర్చించడం జరిగింది. ఎమ్మెల్యే తన దృష్టికి తీసుకు వచ్చిన సమస్యలకు పరిష్కారం చేసేందుకు ప్రభుత్వ పరంగా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని కలెక్టర్ తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గిరిజన గ్రామాల నాయకులు, ప్రజలు, విద్యా వాలంటీర్లు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# 2023 ఎన్నికల ఫలితాలపై ఉండవల్లి అంచనాలు..!?



ఏపీలో ఎలక్షన్ ఫీవర్ మొదలైంది. పార్టీలు కొత్త వ్యూహాలు అమలు చేస్తున్నాయి. టీడీపీ జనసేన పొత్తుతో కొత్త సమీకరణాలు తెర మీదకు వస్తున్నాయి. ఇదే సమయంలో ఫలితాల పైన అప్పుడే అంచనాలు మొదలయ్యాయి. ఏపీలో బీఆర్ఎస్ ఎంట్రీతో కాపు ఓటింగ్ చీలక పైన కొత్త చర్చ మొదలైంది. ఏపీలో కాపు సీఎం నినాదంతో త్వరలో సీఎం కేసీఆర్ పర్యటనకు రానున్నారు. ఇప్పటికే ఏపీకి చెందిన కాపు నేతలు కొందరు బీఆర్ఎస్ లో చేరారు. టీడీపీ - జనసేన పొత్తు పైన ప్రభావం చూపేలా బీఆర్ఎస్ అడుగులు వేస్తోంది. ఇప్పుడు ఈ మొత్తం సమీకరణాల పైన మాజీ ఎంపీ ఉండవల్లి కీలక విశ్లేషణ చేసారు.

కాపు ఓటింగ్ డిసైడింగ్ ఫ్యాక్టర్ కాపు ఓటింగ్ ఎవరికి అనుకూలంగా ఉంటుందనే అంశం పైన మాజీ ఎంపీ ఉండవల్లి ఒక ఇంటర్వ్యూలో ఆసక్తి కర వ్యాఖ్యలు చేసారు. ఏపీలో సీఎం జగన్ చెబుతున్నట్లు క్లాస్ వార్ కాదని..క్యాస్ట్ వార్ కొనసాగుతోందని చెప్పుకొచ్చారు. అధికారంలోకి వస్తే ప్రస్తుతం అమలు చేస్తున్న అన్ని సంక్షేమ పథకాలు అమలు చేస్తామని హామీ ఇస్తున్న అంశం పైన స్పందించారు. ప్రభుత్వ ఉద్యోగుల జీతాలు ఆలస్యం అయినా సంక్షేమ పథకాల్లో భాగంగా పెన్షన్లు మాత్రం ఆగటం లేదన్నారు. జీతాలు ఆలస్యం అయితేనే ఉద్యోగులే గొడవ చేస్తున్నారని.. పెన్షన్లు ఆలస్యం అయితే సహించే పరిస్థితి ఉండదన్నారు. కాపులు సంఖ్య పరంగా అధికారం డిసైడ్ చేసే స్థానంలో ఉన్నా.. ఆర్థికంగా ..రాజకీయం గా ప్రయోజనాలు పొందని లార్జెస్ట్ కమ్యూనిటీగా మిగిలిపోయిందని విశ్లేషించారు.

పవన్ ను కాదని జగన్ కు వేశారు టీడీపీ - జనసేన పొత్తు పెట్టుకున్న కాపులంతా ఆ పార్టీలకే ఓటు వేస్తారని చెప్పలేమని ఉండవల్లి పేర్కొన్నారు. కాపులకు పట్టుదల ఎక్కువగా ఉంటుందని.. 2014 ఎన్నికల్లో టీడీపీకి వేసిన కాపు మెజార్టీ ఓటర్లు 2019లో పవన్ కు మద్దతు ఇవ్వలేదన్నారు. 2019 ఎన్నికల్లో కాపులు మెజార్టీ ఓటింగ్ జగన్ కు అనుకూలంగా పోల్ అయిందని విశ్లేషించారు. కాపు ఓటింగ్ ఎవరికి పడితే వారికి అధికారం దక్కించుకోవటానికి అవకాశం ఉంటుందన్నారు. ఏ రంగంలో చూసినా కమ్మ - రెడ్డి వర్గాలు పోటీ పడుతున్నాయని.. కాపులు వెనుకబడి ఉన్నారని చెప్పుకొచ్చారు. కాపులు ఎవరికి వేసినా మెజార్టీ ఓటింగ్ అటే ఉంటుందని వివరించారు. గోదావరి జిల్లాల్లో కాపు ఓటింగ్ డిసైడింగ్ ఫ్యాక్టర్ గా పేర్కొన్నారు. పవన్ అప్పుడు వేయలేదని..ఇప్పుడు వేస్తారా లేదా అనేది స్పష్టత రావాల్సి ఉందన్నారు.

చిరంజీవి- పవన్ కు తేడా అక్కడే.. చిరంజీవి - పవన్ కల్యాణ్ కు తేడా గురించి ఉండవల్లి విశ్లేషించారు. 2009లో చిరంజీవి ఓడిపోయిన తరువాత క్రమేణా రాజకీయాలకు దూరం అయ్యారని గుర్తు చేసారు. 2019లో పవన్ రెండు అసెంబ్లీ స్థానాల్లో ఓడిపోయినా..వెంటనే తిరిగి ప్రజల్లోకి వచ్చారని గుర్తు చేసారు. చిరంజీవి 2014 వరకు పార్టీ కొనసాగించి ఉంటే రాష్ట్ర విభజన సమయంలో సీఎం అయ్యే అవకాశం దక్కేదన్నారు. పవన్ కు సినిమాలతో పాటుగా రాజకీయాలన్నా ఆసక్తి ఎక్కువగా ఉందన్నారు. చిరంజీవికి సినిమాలే ప్రాణమని చెప్పుకొచ్చారు. వచ్చే ఎన్నికల్లో హోరా హోరీ పోరు తప్పదని ఉండవల్లి అంచనా వేసారు. ఇప్పటికే వైసీపీ - టీడీపీ రెండు పార్టీలు అధికారం పైన ధీమాతో ఉన్నాయి.

# నాణ్యత, అధిక దిగుబడి నిచ్చే నూతన వంగడాలు ప్రవేశ పెట్టాలి



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** పసుపు, పైనాఫిల్ పంటలలో మార్కెట్ డిమాండు గల అధిక నాణ్యత, దిగుబడిల నిచ్చే రకాల సాగును ప్రోత్సహించాలని జిల్లా కలెక్టరు నిశాంత్ కుమార్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరు కార్యాలయంలో ఐ.టి.డి.ఎ. ప్రాజెక్టు అధికారులు, వ్యవసాయ, ఉద్యానవనశాఖ, డి.ఆర్.డి.ఎ. అధికారులతో సమావేశం నిర్వహించారు. గిరిజనులు పండించే పంటలతో విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీని ప్రోత్సహించుటకు ప్రభుత్వం నుండి కావలసిన సహకారం కొరకు ప్రణాళికను తయారు చేయాలని గత సమావేశంలో ఇచ్చిన ఆదేశాల మేరకు అధికారులు అందజేసిన నివేదికను పరిశీలించారు. రైతుల పంటలకు అధిక ధరలు పొందుటకు మార్కెట్ లో డిమాండు గల రకాలను సాగు చేయించాలన్నారు. నివేదికలో జీడి ఉపఉత్పత్తులు తయారీ, జీడి ప్రాససింగు యూనిట్లు అద్దె ప్రాతిపదికన ఏర్పాటు, జిల్లాలో గల అన్నిరకాల గొడౌన్ల సమగ్ర సమాచారం తదితర అంశాలను పొందుపరచి నివేదిక అందజేయాలని జిల్లా కలెక్టరు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీతంపేట ఐ.టి.టి.ఎ. ప్రాజెక్టు అధికారి బి. నవ్య, డి.ఆర్.డి.ఎ. ప్రాజెక్టు డైరెక్టర్ పి. కిరణ్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి రాబర్ట్ పాల్, జిల్లా ఉద్యాన అధికారి కె.వి.ఎస్.ఎన్. రెడ్డి, సహాయ ప్రాజెక్టు అధికారులు పాల్గొన్నారు.

# టీటీడీ భద్రతా విషయంలో ఎక్కడా రాజీ పడటం లేదు

## శ్రీవారి ట్రస్టుకు 10వేలు విరాళం ఇచ్చిన భక్తులకు ఒకసారి బ్రేక్ దర్శనం



**తిరుమల:** తిరుమల తిరుపతి దేవస్థానం ఈవో ధర్మారెడ్డి కీలక నిర్ణయం ప్రకటించారు. కొద్ది రోజులగా తిరుమల డ్రోన్ విజువల్స్ కు సంబంధించి వివాదం కొనసాగుతోంది. దీనిపై ఇప్పటికే టీటీడీ విజిలెన్స్ విచారణ ప్రారంభించింది. ఇప్పుడు ఈ వివాదంపై ఈవో ధర్మారెడ్డి స్పందించారు. డ్రోన్‌కి సంబంధించి ఐఓసీకి పర్మిషన్ ఇవ్వడం వాస్తవమేనని ధర్మారెడ్డి చెప్పుకొచ్చారు. అయితే, అన్నదానం నుంచి డంపింగ్ యార్డు వరకు మాత్రమే అనుమతి ఉందని వివరించారు. ఐఓసీ సిబ్బంది అత్యుత్సాహం ప్రదర్శించారన్నారు. ఐఓసీ సిబ్బందిపై కేసు నమోదు చేశామన్నారు. డ్రోన్‌తో శ్రీవారి ఆలయం చిత్రికరణపై దర్యాప్తు కొనసాగుతోందన్నారు. యూట్యూబ్‌లో ఉన్న వీడియోను తొలగించామన్నారు. తిరుమలలో యాంటీ డ్రోన్ సిస్టమ్ తీసుకొని వస్తున్నట్లు ధర్మారెడ్డి ప్రకటించారు.

టీటీడీ భద్రత విషయంలో ఎక్కడా రాజీ పడటం లేదని ధర్మారెడ్డి స్పష్టం చేసారు. పటిష్ఠమైన భద్రతా వ్యవస్థ ఉందని చెప్పుకొచ్చారు. త్వరలోనే యాంటీ డ్రోన్ టెక్నాలజీ అమలు చేస్తామని చెప్పారు. ఇదే సమయంలో టీటీడీకి గదుల కేటాయింపుతో రూ.71.41 కోట్లు ఆదాయం వచ్చిందన్నారు. శ్రీవాణి ట్రస్టుకి రూ.10 వేలు విరాళం ఇచ్చిన భక్తులకు ఒక్కసారి బ్రేక్ దర్శనం ఇచ్చే పద్ధతిని అమలు చేస్తున్నామని చెప్పుకొచ్చారు. శ్రీవాణి ట్రస్టు ద్వారా దాదాపు రూ.650 కోట్ల నిధులు సమకూరిరనట్లు వెల్లడించారు. ఈ నిధులతో 26 జిల్లాల్లో 2068 ఆలయాలు నిర్మాణంలో ఉన్నాయని ఈవో వివరించారు. సమరత సంస్థ ఫౌండేషన్ ద్వారా ఈ ఆలయాల నిర్మాణం పనులు జరుగుతున్నాయన్నారు. 111 ఆలయాల పనులు పూర్తి అయినట్లు చెప్పారు.

320 ఆలయాల నిర్మాణానికి 32 కోట్ల రూపాయలను మంజూరు చేసిన అంశాన్ని వెల్లడించారు. దేవాదాయ శాఖ ద్వారా 932 ఆలయాల మరమ్మత్తులకు రూ.100 కోట్లు.. పురాతన 150 ఆలయాలకు జీర్ణోద్ధరణకూ రూ.130 కోట్లు కేటాయించామని.. రానున్న ఆరు నెలల్లో అన్ని ఆలయాల నిర్మాణాలనూ పూర్తి చేస్తామని ఈవో ప్రకటించారు. టీటీడీ ఆధ్వర్యంలో వసతి గదుల ధరల పెంపు పైనా ఆయన స్పందించారు. టీటీడీ ఆధ్వర్యంలో 396 కళ్యాణ మండపాలు ఉన్నాయని.. తిరుపతిలోని శ్రీనివాస కళ్యాణ మండపానికీ మరమ్మతులు చేశామని చెప్పారు. స్థానికుల కోరిక మేరకే ఆధునికరించి.. అద్దె ధరను పెంచామని ధర్మారెడ్డి వివరించారు. 384 కళ్యాణ మండపాల అద్దె ధరలను పెంచలేదని స్పష్టం చేసారు, తిరుమలలో ఉద్యోగులకు కేటాయించిన 850 గదుల్లో..650 గదులను వెనక్కి తీసుకొని సామాన్య భక్తులకు కేటాయిస్తున్నామని వివరించారు. శ్రీవాణి ట్రస్టుకు ప్రత్యేక అకౌంట్ ఉందని ధర్మారెడ్డి చెప్పారు.


శ్రీరస్తు శుభమస్తు అవిఘ్నమస్తు

ఆహ్వానము







ఆద్యాది శ్రీ మహాలక్ష్మిదేవాలయము

ఆనందవనం, భీమునిపట్నం

మహాకుంభాభిషేకము

స్వస్తిశ్రీ చాంద్రమానేన శ్రీ శుభకృత్ నామ సంవత్సర మాఘ శుద్ధ పంచమి ఉత్తర ప్రోష్టపదా నక్షత్ర మీన లగ్న శుభ నవాంశము నందు అనగా తేది 26.01.2023

ఉ. గం. 9.50 ని.ల నుండి 10.18 ని.ల వరకు

శ్రీ కంచి కామకోటి పీఠాధిపతులు జగద్గురు శంకరాచార్య

శ్రీశ్రీశ్రీ విజయేంద్ర సరస్వతీ మహాస్వామి వారి

దివ్యకరకమలములచే సర్వజగత్సాక్షి శ్రీ మహాగణపతికి మరియు

ఆద్యాది శ్రీ మహాలక్ష్మి అమ్మవారికి

మహాకుంభాభిషేక మహోత్సవము

జరిపించుటకు కంచికామకోటి పీఠాధిపతులచే సుముహూర్తము నిర్ధారింపబడి అనుగ్రహించబడినది. ఆనంతరము స్వామి వారి అనుగ్రహ భాషణము కలదు. కావున తామెల్లరూ పై కార్యక్రమమునకు విచ్చేసి, దర్శించి, పరివార దేవతాయుక్తమైన ఆద్యాది శ్రీ మహాలక్ష్మి అమ్మవారి అనుగ్రహాన్ని పొందవలసినదిగా కోరుచున్నాము.

ఇట్లు

కార్యనిర్వాహక వర్గము

మహాలక్ష్మిటెంపుల్ అండ్ చారిటబుల్ ట్రస్టు

ఆనందవనం, భీమునిపట్నం

## భారతదేశంలోని మాతృమూర్తుల కోసం స్లర్ప్ మరియు అనుష్క శర్మ ర్యాలీ

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఈ ఏడాదిని అంతర్జాతీయ మిల్లెట్స్ సంవత్సరంగా ప్రకటించారు. ఈ సందర్భంగా బాలీవుడ్ హీరోయిన్ అనుష్క శర్మ తృణధాన్యాల ప్రాముఖ్యతను మరియు పిల్లలను ఆరోగ్యకరమైన, సంతోషకరమైన భవిష్యత్తు కోసం ఏర్పాటు చేయడంలో తృణధాన్యాల పాత్రను నొక్కిచెప్పారు.

తృణధాన్యాలపై ప్రజల్లో అవగాహన రోజురోజుకి పెరుగుతోంది. అవగాహనతో పాటు వీటిని వాడే వారి సంఖ్య కూడా రోజురోజుకి పెరుగుతోంది. అందుకే ఈ ఏడాదిని అంతర్జాతీయ మిల్లెట్స్ సంవత్సరంగా కూడా ప్రకటించారు. ఈ సందర్భంగా చిన్న పిల్లలకు తృణధాన్యాల ద్వారా అహారాన్ని అందించే స్లర్ప్ సంస్థ కూడా మిల్లెట్స్ యొక్క గొప్పదనాన్ని ప్రపంచానికి చాటి చెప్పాలని సిద్ధమైంది. అందులో భాగంగా భారతదేశంలోని మాతృమూర్తులంతా ఒకరితో ఒకరు కనెక్ట్ అయ్యేందుకు మరియు తృణధాన్యాల గొప్పదనంపై అందరికి అవగాహన కలిగేందుకు దేశంలోనే మొట్టమొదటి డిజిటల్ కమ్యూనిటీ అయినటువంటి "యస్ మామ్స్"ని ఆవిష్కరించింది. ముంబయిలో జరిగిన ప్రతిష్టాత్మక కార్యక్రమంలో బాలీవుడ్ నటి, స్లర్ప్ ఫార్మ్ పెట్టుబడిదారు మరియు మాతృమూర్తి అనుష్క శర్మ "యస్ మామ్స్"ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి దేశవ్యాప్తంగా 150 మంది మాతృమూర్తులు హాజరయ్యారు.

బిడ్డల తల్లులు నిరంతరం తమ చిన్నారుల ఆరోగ్యం గురించే ఆలోచిస్తూ ఉంటారు. మరీ ముఖ్యంగా వారికి మంచి అహారాన్ని నిరంతరం అందించాలని తపనపడిపోతుంటారు.

# కుటుంబ 'బడ్జెట్'కు బీమా భరోసా



వ్యక్తిగత పన్ను చెల్లింపుదారుల కుటుంబ బడ్జెట్‌లో బీమా సంబంధిత ఖర్చులు కీలకంగా మారాయి. అధిక ద్రవ్యోల్బణం, పెరుగుతున్న వైద్య ఖర్చుల నేపథ్యంలో ఫిబ్రవరి 1న నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టనున్న కొత్త బడ్జెట్ (Budget 2023) నుంచి సామాన్యులు బీమా సంబంధిత ఉపశమనాలను ఆశిస్తున్నారు. బీమా పరిశ్రమ కూడా సామాన్యులకు ప్రయోజనాలను అందించాలని కోరుతోంది. ఫలితంగా పరిశ్రమ వృద్ధి చెంది అందరికీ బీమా పథకాలు అందుబాటులోకి వస్తాయని చెబుతోంది.

**సెక్షన్ 80డీ పరిమితి పెంపు..**

ప్రస్తుతం, 60 ఏళ్ల కంటే తక్కువ వయసున్న వ్యక్తులు ఆదాయపు పన్ను చట్టం, 1961లోని సెక్షన్ 80డీ కింద తమకు, వారి జీవిత భాగస్వామికి, ఆధారపడిన పిల్లలకు లేదా తల్లిదండ్రుల కోసం చెల్లించే ఆరోగ్య బీమా ప్రీమియంలపై పన్ను మినహాయింపు కోసం క్లెయిమ్ చేసుకోవచ్చు. ఒక ఆర్థిక సంవత్సరానికి రూ.25,000 ప్రీమియం చెల్లింపులపై పన్ను మినహాయింపును పొందవచ్చు. తల్లిదండ్రుల వయసు 60 కంటే తక్కువ అయితే, వారి బీమా ప్రీమియం రూ. 25,000లపై ప్రత్యేక మినహాయింపూ ఉంటుంది. ఒకవేళ 60 ఏళ్లు పైబడిన వారైతే ఈ పరిమితి రూ. 50,000 వరకు ఉంది.

వైద్య ఖర్చులు పెరిగిన నేపథ్యంలో ఎక్కువ హామీ మొత్తానికి బీమా తీసుకోవాల్సిన అవసరం ఏర్పడుతోంది. అలాంటప్పుడు ప్రీమియం కూడా పెరుగుతుంది. ఈ నేపథ్యంలో పన్ను మినహాయింపు పరిమితులను పెంచాలని సామాన్యులు కోరుతున్నారు. పైగా ఎక్కువ మంది బీమా తీసుకోవడానికి కూడా ఇది దోహదం చేస్తుంది.

**జీవిత బీమా కోసం ప్రత్యేక సెక్షన్..**

వ్యక్తిగత పాలసీదారుడు ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 80C కింద రూ. 1.5 లక్షల వరకు మినహాయింపులను క్లెయిమ్ చేసుకోవచ్చు. జీవిత బీమా ప్రీమియంలతో పాటు 80C కింద 'యూనిట్ లింక్డ్ ఇన్సూరెన్స్ ప్లాన్'లు సహా ఇతర పెట్టుబడులు కూడా ఉంటాయి. ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 80CCC కింద ఒక వ్యక్తి యాన్యుటీ లేదా పెన్షన్ ప్లాన్‌ల కోసం చేసే చెల్లింపులపై మినహాయింపునకు అనుమతిస్తోంది. మొత్తం మినహాయింపు పరిమితిని నిర్ణయించడానికి సెక్షన్ 80CCC కింద మినహాయింపులను కూడా 80Cతో కలుపుతున్నారు. ప్రస్తుతం, సెక్షన్ 80C పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ (PPF), ఐదేళ్ల టైమ్ డిపాజిట్, జీవిత బీమా ప్రీమియంలు, ELSS మ్యూచువల్ ఫండ్‌లు, గృహ రుణాలపై చెల్లించే వడ్డీ సహా మరికొన్ని పెట్టుబడులపై మినహాయింపులను అనుమతిస్తోంది.

ద్రవ్యోల్బణం పెరుగుతున్నప్పటికీ.. 80సీ గరిష్ఠ పరిమితి తొమ్మిదేళ్లుగా రూ. 1.5 లక్షలుగానే ఉంది. ఈ నేపథ్యంలో జీవిత బీమాను ప్రజలకు మరింత చేరువచేసేందుకు సెక్షన్ 80డీ తరహాలో జీవిత బీమా ప్రీమియం మినహాయింపు కోసం ప్రత్యేక విభాగం ఉండాలని నిపుణులు కోరుతున్నారు.

పింఛను ప్లాన్‌లకూ 80CCD

జాతీయ పింఛను పథకం (NPS)లో చేసే పెట్టుబడిపై రూ. 50,000 వరకు ప్రస్తుతం, సెక్షన్ 80CCD(1B) కింద ప్రత్యేక పన్ను మినహాయింపు ఉంది. కానీ జీవిత బీమా కంపెనీలు అందించే పింఛను లేదా యాన్యుటీ ప్లాన్‌లకు (సెక్షన్ 80CCC) మాత్రం ప్రత్యేక మినహాయింపు లేదు. వాటిని సెక్షన్ 80C కింద ఇచ్చే రూ. 1.5 లక్షల పరిధిలోనే కలిపేశారు. అయితే, సెక్షన్ 80CCD కింద ఇచ్చే మినహాయింపును బీమా సంస్థలు అందించే పింఛను, యాన్యుటీ ప్రీమియంలకు కూడా విస్తరించాలనే డిమాండ్ వినిపిస్తోంది.

**జీఎస్‌టీ తగ్గించాలి..**

భారతదేశంలో ఆరోగ్య బీమా వ్యాప్తిని మెరుగుపరచడానికి, 'ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ ఆఫ్ ఇండియా (IRDAI)' గత కొన్ని సంవత్సరాలుగా అనేక కార్యక్రమాలను ప్రారంభించింది. అయినప్పటికీ ఆశించిన స్థాయిలో ఫలితాలు రావడం లేదు. ఈ నేపథ్యంలో వస్తు, సేవల పన్ను (GST)ను తగ్గించడం ద్వారా బీమా పాలసీలను మరింత అందుబాటు ధరల్లోకి తీసుకురావచ్చని బీమా పరిశ్రమ వర్గాలు చెబుతున్నాయి. ప్రస్తుత 18 శాతం జీఎస్‌టీని 5 శాతానికి తగ్గించడం అందుకు దోహదం చేస్తుందని నిపుణులు అంటున్నారు.

**ఇతర బీమాలకూ మినహాయింపులు..**

ప్రస్తుతం, జీవిత బీమా ప్రీమియం కోసం సెక్షన్ 80C కింద మినహాయింపు అందుబాటులో ఉంది. ఆరోగ్య బీమా ప్రీమియంలకు సెక్షన్ 80D కింద మినహాయింపు ఇస్తున్నారు. కానీ, ప్రయాణ బీమా, గృహ బీమా, వ్యక్తిగత ప్రమాద బీమా పాలసీల్లో చెల్లించే ప్రీమియంలపై మాత్రం ఎలాంటి మినహాయింపు అందుబాటులో లేదు. వీటికి కూడా పన్ను మినహాయంపులను వర్తింపజేయాలనే డిమాండ్ ఉంది.

## స్పందనకు 221 వినతులు



**విజయనగరం:** జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన స్పందన వినతుల కార్యక్రమంలో ప్రజల నుంచి వివిధ సమస్యలకు సంబంధించి 221 వినతులు అందాయి. వాటిలో రెవెన్యూ విభాగానికి సంబంధించి అత్యధికంగా 166 అందాయి. డి.ఆర్.డి.ఎ కు 17, హౌసింగ్ కు 15, మున్సిపల్ శాఖ కు 7, వైద్య శాఖ కు 11, మిగిలినవి ఇతర శాఖలకు చెందిన వినతులు . పింఛన్ల కోసం, రేషన్ కార్డుల జారీ, ఉపాధి కల్పన, ఉపాధి హామీ బిల్లుల చెల్లింపు ఇతర సమస్యలపై మిగిలిన వినతులు అందాయి. జిల్లా కలెక్టర్ ఎ. సూర్యకుమారి, డి.ఆర్.ఓ గణపతి రావు, ప్రత్యేక ఉప కలెక్టర్లు పద్మావతి, సూర్యనారాయణ, దొర పాల్గొని ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ. స్పందన లో అందిన వినతులు పెండింగ్ పెట్టకుండా గడువు లోగా పరిష్కారం అయ్యేలా చూడాలన్నారు.

## అనకాపల్లి జిల్లా ఎస్పీ స్పందనకు 20 ఫిర్యాదులు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం జిల్లా ఎస్పీ గౌతమి శాలి, "స్పందన" కార్యక్రమాన్ని నిర్వహించి, ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించి, వారి సమస్యలను తెలుసుకొని, సంబంధిత పోలీసు అధికారులతో మాట్లాడి, వారి సమస్యల పరిష్కారానికి చట్ట పరిధిలో చర్యలు చేపట్టాలని, ఫిర్యాదు దారులకు న్యాయం చేయాలని అధికారు లను ఆదేశించారు.వీటిలో ముఖ్యంగా ఆస్థి తగాదాలు, కుటుంబ కలహాలు మరియు చీటింగ్ తదితర ఫిర్యాదులు అందాయి.

## యుటిలిటీ ఎన్టీపీసీ ఆధ్వర్యంలో సైకిళ్లు, కుట్టు మిషన్లు పంపిణీ



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** మండల కేంద్రమైన పరవాడ బాలుర ఉన్నత పాఠశాలలో. సర్పంచ్ సిరిపురపు అప్పలనాయుడు. అధ్యక్షతనలో యుటిలిటీ పవర్ టెక్ లిమిటెడ్ (యుపిఎల్) సింహాద్రి ఎన్టీపీసి. సిఎస్ఆర్ నిధుల్లో భాగంగా 4 లక్షల రూపాయలు వెచ్చించి 9వ తరగతి విద్యార్థినిలకు 20 సైకిళ్లు, డ్వాక్రా మహిళలకు 16 కుట్టు మిషన్లు ఎంపీపీ పైల వెంకట పద్మలక్ష్మి శ్రీనివాసరావు చేతులు మీదగా సోమవారం అందచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్క రాము నాయుడు, పెందుర్తి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పైల అప్పలనాయుడు, ఉప సర్పంచ్ బండారు రామరావు, యుపిఎల్. ఆర్ ఎమ్ అరుణ్ ప్రమానిక్, ఫైనాన్స్ హెడ్ అనంత్ షా, హెచ్ అర్ అనిల్ కుమార్ సాహూ, సి అండ్ ఎం బిశ్వాస్, వార్డు మెంబెర్లు పోతల అప్పలనాయుడు, గండి ఈశ్వరరావు, సిరిపురపు రాజేష్, వై.సి.పి నాయకులు సిరిపురపు అయ్యాబాబు, పంచాయతీ కార్యదర్శి అచ్చుత రావు, డ్వాక్రా మహిళలు, విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## విశాఖపట్నం ఎంపీగా జేడి లక్ష్మీనారాయణ పోటీ



**అమరావతి:** వచ్చే ఎన్నికల్లోనూ విశాఖపట్నం నుంచే ఎంపీగా పోటీ చేస్తానని లక్ష్మీనారాయణ తేల్చిచెప్పారు. జనసేనలోనే ఆయన చేరే అవకాశం ఉందని అంటున్నారు. లక్ష్మీనారాయణ సైతం కాపు సామాజికవర్గానికి చెందినవారే.వైసీపీ అధినేత జగన్ అక్రమాస్తుల కేసులో జగన్ను హైదరాబాద్లో విచారించింది జేడీ లక్ష్మీనారాయణే కావడం గమనార్హం. అప్పుడు సీబీఐ జాయింట్ డైరెక్టర్గా లక్ష్మీనారాయణ వ్యవహరించారు.కాగా వివిధ టీవీ చానెళ్లకు యూట్యూబ్ చానెళ్లకు ఇటీవల కాలంలో వరుస ఇంటర్వ్యూలు ఇస్తున్నారు. ఈ నేపథ్యంలో ఒక మీడియా సంస్థతో మాట్లాడిన లక్ష్మీనారాయణ వచ్చే ఎన్నికల్లో పొత్తులపై సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను తెలుగుదేశం జనసేన మధ్య పొత్తుంటుందని ఎక్కడా చెప్పలేదన్నారు. ఈ రెండు పార్టీలు కలిస్తే వైఎస్సార్సీపీపై ఖచ్చితంగా ప్రభావం ఉంటుందని చెప్పారు.

టీడీపీ-జనసేన మధ్య పొత్తు కుదిరితే సీట్ల పంపకాలు ఎలా ఉంటాయో చూడాల్సి ఉందన్నారు. అలాగే సమీకరణాలు ఎలా మారతాయన్నది కూడా ముఖ్యమేనన్నారు. పరిపాలించడానికి ప్రజలు ఐదేళ్ల కాలానికి అధికారం ఇచ్చారని పాలించలేమని భావిస్తే చేతులు ఎత్తేయాలన్నారు. అంతేకానీ ముందస్తు ఎన్నికలకు వెళ్లడం సరికాదన్నారు.

విశాఖపట్నం నుంచి మరోసారి తాను పోటీ చేస్తానని తెలిపారు. తన భావాలకు ఆలోచనలకు తగినట్లుగా ఉండే పార్టీని ఎంపిక చేసుకుంటానని వెల్లడించారు. తనకు ఏ పార్టీ నచ్చకపోతే స్వతంత్ర అభ్యర్థిగా పోటీకి దిగుతానని స్పష్టం చేశారు.పవన్ కల్యాణ్ పై సినీ నటుడు అలీ పోటీ చేస్తానంటున్నారని.. ఈ వ్యాఖ్యలపై స్పందించాలని కోరగా ఇలాంటి వాటిని ప్రచారంలో పెట్టి రాష్ట్రంలో ఉన్న అసలు సమస్యలను పార్టీలు పక్కదారి పట్టిస్తున్నాయని లక్ష్మీనారాయణ వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో నెలకొన్న ఆర్థిక పరిస్థితి గురించి నిరుద్యోగం గురించి ఎవరూ మాట్లాడకుండా.. వాటిని పక్కదారి పట్టించడానికి ఉద్దేశపూర్వకంగానే అలీ పోటీ చేస్తారు అంటూ ఇలాంటి వార్తలను ప్రచారంలో పెడుతున్నారని చెప్పారు. ప్రధాన విషయాలను పక్కదారి పట్టించడానికి ఇది కూడా ఒక స్ట్రాటజీ కావొచ్చన్నారు.ప్రతి పార్టీకి అనుబంధంగా బలమైన సోషల్ మీడియా విభాగాలు ఉన్నాయని లక్ష్మీనారాయణ గుర్తుచేశారు. వీటిని సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్నారని చెప్పారు. ఇలాంటి అంశాలతోనే ప్రజల్ని బిజీగా ఉంచుతున్నారని హాట్ కామెంట్స్ చేశారు. అలీ పవన్ కల్యాణ్ పై పోటీచేయవచ్చని పార్టీ ఆదేశిస్తే పోటీచేస్తారని అందులో తప్పు పట్టాల్సిందేమీ లేదన్నారు. తనను కూడా ఒకవేళ తన పార్టీ అధిష్టానం ఫలానా చోట పోటీ చేయాలని కోరితే పోటీ చేయకతప్పదన్నారు. రాజకీయాల్లో వ్యక్తిగత విమర్శలు సరికాదని అవి చేసేవారి స్థాయిని దిగజారుస్తాయని లక్ష్మీనారాయణ తన అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రభుత్వ విధానాలు ప్రజల సమస్యల గురించే మాట్లాడాలని కోరారు.తన పేరు ముందు ఉండే జేడీ అంటే జనతా దోస్త్ అనే అర్థం కూడా వస్తుందని వ్యాఖ్యానించారు. అదేవిధంగా తమ ఫౌండేషన్ను జాయింట్ ఫర్ డెవలప్మెంట్ అని పేరు పెట్టినట్లు తెలిపారు.ఇక నారా లోకేష్ పాదయాత్రపై జేడీ తనదైన శైలిలో స్పందించారు. గతంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి చంద్రబాబు జగన్ షర్మిల కూడా పాదయాత్రలు చేశారని గుర్తు చేశారు. ప్రజల సమస్యలు తెలియడం రాజకీయ నేతలకు ముఖ్యమన్నారు.

## భారత్ జోడో వేళ

### అసలు సర్జికల్ దాడులే జరగలేదు



**జమ్మూ:** భారత్ జోడో వేళ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత దిగ్విజయ్ సింగ్ దుమారం రేపారు. అసలు సర్జికల్ దాడులే జరగలేదన్నారు. సర్జికల్ దాడులకు ఆధారాలే లేవన్నారు. నియంత్రణను రేఖను దాటి పాకిస్థాన్‌లోని ఉగ్రవాద శిబిరాలపై భారత బలగాలు జరిపిన సర్జికల్ దాడుల్లో ఉగ్రవాదులను చంపేశామని అబద్ధాలు చెబుతూ పబ్బం గడుపుకుంటున్నారని దిగ్విజయ్ కేంద్ర ప్రభుత్వంపై ఆరోపణలు గుప్పించారు. 2016, 2019లో పాకిస్థాన్‌లోని ఉగ్రవాద శిబిరాలపై జరిగిన సర్జికల్ దాడులకు సంబంధించి మోదీ సర్కారు పార్లమెంట్‌కు ఆధారాలు సమర్పించలేదని దిగ్విజయ్ చెప్పారు. భారత్ జోడో యాత్రలో భాగంగా జమ్మూలో జరిగిన బహిరంగసభలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. దేశ ప్రజలంతా ముందుకొచ్చి కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీయాలని దిగ్విజయ్ కోరారు. దిగ్విజయ్ గతంలో కూడా ఈ తరహా వ్యాఖ్యలు చేశారు.కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ వెంట దిగ్విజయ్ కూడా భారత్ జోడో యాత్రలో పాల్గొంటున్నారు. జమ్మూలో జరిగిన బహిరంగ సభలో రాహుల్ మాట్లాడుతూ జమ్మూకశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తి ఇవ్వాల్సిందేనన్నారు. జమ్మూకశ్మీర్ ప్రత్యేక ప్రతిపత్తికి కాంగ్రెస్ పార్టీ పూర్తి మద్దతు ఇస్తుందని రాహుల్ హామీ ఇచ్చారు. వాస్తవానికి కేంద్ర ప్రభుత్వం 2019 ఆగస్టులో జమ్మూకశ్మీర్‌లో ఆర్టికల్ 370 రద్దు చేసింది.2016, సెప్టెంబర్ 29న పాకిస్థాన్ ఆక్రమిత కాశ్మీర్‌లోని ఉగ్రవాద శిబిరాలపై నియంత్రణ రేఖను దాటి సర్జికల్ దాడులు చేసినట్లు కేంద్ర ప్రభుత్వం తెలిపింది. దాడుల్లో పాకిస్థాన్‌వైపు పెద్ద సంఖ్యలో మరణాలు సంభవించాయని నాటి మోదీ ప్రభుత్వం తెలిపింది. సెప్టెంబర్ 18న జమ్మూకశ్మీర్‌లోని యూరీలో సైనిక స్థావరంపై పాక్ ప్రేరిత నలుగురు ఉగ్రవాదులు ఆత్మాహుతి దాడి చేశారు. ఈ ఉగ్రదాడిలో 19 మంది భారత సైనికులు చనిపోయారు. ప్రతిగా పది రోజుల్లోనే భారత సైన్యం సర్జికల్ దాడులు నిర్వహించినట్లు భారత సైన్యానికి చెందిన డైరక్టర్ జనరల్ లెఫ్టినెంట్ జనరల్ రణ్‌బీర్ సింగ్ నాడు వెల్లడించారు.

## 24 న ఉస్మానియా యునివర్శిటీ లో కర్పూరి ఠాకూర్ 99వ జయంతి వేడులు



**హైదరాబాద్:** ప్రజల మనసులు గెలుచుకున్న వీరుడు, బీహార్ మాజీ ముఖ్యమంత్రి- జన్ నాయక్ కర్పూరి ఠాకూర్ 99వ జయంతిని ఈ నెల 24 న ఉస్మానియా యునివర్సిటీ లోని ఐఇటిఇ ఆడిటోరియం లో నిర్వహిస్తున్నట్లు జన్ నాయక్ కర్పూరి ఠాకూర్ ఫౌండేషన్ చైర్మెన్ డి. అశోక్, కన్వీనర్ ఎం.సూర్యనారాయణ లు తెలిపారు.లెజెండరీ లీడర్ శతజయంతి సంవత్సరంలోకి అడుగుపెడుతున్న తరుణంలో, ప్రజలు ఉన్నత విద్యను అభ్యసించకుండా ఉన్న అడ్డంకిని కూల్చివేసేందుకు 10వ తరగతిలో ఆంగ్లాన్ని తప్పనిసరి సబ్జెక్ట్‌గా తొలగించడంతోపాటు ఆయన జీవితం , ఆయన తీసుకున్న కొన్ని మైలురాయి నిర్ణయాలను ప్రతిబింబించాయన్నారు. ఓబీసీకి 26 శాతం రిజర్వేషన్లు కూడా ప్రవేశపెట్టడమే కాకుండా ఈబీసీ, అగ్రవర్ణాల్లోని మహిళలు, పేదలు. మహిళల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం, పేదలు, సామాజికంగా వెనుకబడిన వారికి సహాయం చేయాలనే అతని ఆలోచనను కేంద్ర ప్రభుత్వంతో సహా అనేక ప్రభుత్వాలు అనుకరిస్తున్నాయని తెలిపారు.జన్ నాయక్ 1924 జనవరి 24న పితౌంఝియా గ్రామంలో జన్మించాడు.1988లో అప్పటి బీహార్ ముఖ్యమంత్రి భగవత్ ఝా ఆజాద్ చేత ఈ గ్రామం పేరును కర్పూరి గ్రామం గా మార్చారు. ఈ గ్రామం నుండి రావడం అరుదైన గౌరవం. ఏదైనా బీహార్ సీఎం, అది కూడా ప్రతిపక్ష శిబిరం నుంచి వచ్చిన సీఎం కావడం కూడా విశేషం.1952 నుంచి 1985 వరకు తొమ్మిది సార్లు ఎమ్మెల్యేగా పనిచేసిన జన్ నాయక్ ఓటమి ఎరుగని రీతిలో నిలిచారు. అతను 1977లో సమస్తిపూర్‌లో లోక్‌సభకు కూడా ప్రాతినిధ్యం వహించాడు. ప్రతిపక్షం నుండి ప్రముఖ వాణిని వినిపించిన జన్‌నాయక్, మొదటి కాంగ్రెసేతర ప్రభుత్వంలో 1967లో బీహార్ డిప్యూటీ సీఎం అయ్యాడు , 1970లో సీఎం పీఠాన్ని అలంకరించాడు. అయితే అతనికి మొదటి ఆరు నెలలు మాత్రమే లభించింది. సీఎం హోదాలో 10వ తరగతి వరకు విద్యను ఉచితంగా అందించడంతోపాటు పాఠశాల పాఠ్యపుస్తకాలను ఉచితంగా అందించడం వంటి అనేక విద్యా సంస్కరణలను ఆయన ప్రారంభించారు. అతను లాభాపేక్ష లేని భూముల నుండి అద్దెను కూడా మాఫీ చేశాడు.వ్యక్తిగత స్థాయిలో, జన్ నాయక్ కర్పూర్ ఠాకూర్‌కి "ఇటుక ఇల్లు" లేదా "బ్యాంక్ బ్యాలెన్స్" లేదు. అతను తన సరళత మరియు నిజాయితీ విషయం లో ఎల్లప్పుడూ అందరికీ గుర్తుంటారు. మానవత్వంపై ఆయనకు అచంచల విశ్వాసం ఉండేది. "రేపు నువ్వు చనిపోయేలా జీవించు" లేదా ఎప్పటికీ జనం లో జీవించి ఉన్నట్టు జీవించు" అనేవారు, అదే అతని జీవితానికి మార్గదర్శక శక్తి.

## శ్రీ గౌరీ పరమేశ్వరుల ఉత్సవకరపత్రం ఆవిష్కరించిన మంత్రి అమర్నాథ్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఈనెల28 న జరిగే గవరపాలెం శ్రీ గౌరీపరమేశ్వరుల ఉత్సవ ప్రోగ్రామ్ పేపర్ ని రాష్ట్ర పరిశ్రమలు, పెట్టుబడులు, మౌళిక సదుపాయాలు, వాణిజ్యం, ఐటి శాఖ మంత్రి గుడివాడ అమర్ నాథ్ ఆవిష్కరించారు. ఈ సంధర్భముగా ఆయన మాట్లాడుతూ.. గౌరీపరమేశ్వరులు అంటే చాలా మహిమ గల గ్రామదేవత అని, గత 137 సంవత్సరాలుగా ఈ ఉత్సవాన్ని విజయవంతంగా నిర్వహించడం అమోఘమని, కళాకారులని, ప్రజాప్రతినిధులని, వ్యాపారులని, అధికారులని, అనకాపల్లి ప్రజలను సమన్వయం చేసుకుంటూ ఈ ఉత్సవాన్నినిర్వహిస్తున్న ఉత్సవ అధ్యక్షులు కొణతాల సంతోష్ అప్పారావు నాయుడు ఉత్సవకమిటీ అభినందనీయులని కొనియాడారు. ఈ ఉత్సవానికి తన పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి కొణతాల శ్రీనువాసరావు, కోశాధికారి కొణతాల నూక మహలక్ష్మినాయ్డు, ఆలయప్రతినిధులు కొణతాల మురళీకృష్ణ, పి.వి.రమణ, కొణతాల ప్రసాద్,దాడి కృష్ణ, కాండ్రేగుల విస్సు,కొణతాల కృష్ణంరాజు,పెంటకోట గణేష్,,గండేపల్లి మురళీ., ఎంఎల్వి ప్రసాద్, పీలా శ్రీనువాసరావు,ఆళ్ళ మధు,మళ్ళ రాజు,పెంటకోట లక్ష్మినారాయణ,దొడ్డి జీవన్ తదితరులు పాల్గొన్నారు.

# నువ్వులు పచ్చిగా తింటున్నారా..



నువ్వులు ఎప్పట్నుంచో మన వంటింట్లో ఓ భాగం. వీటిని మనం వంటల్లో అనేక రకాలుగా వాడతాం. కూరల్లో, సలాడ్స్లో వేసుకుంటాం. వీటితో స్వీట్స్, పచ్చళ్ళు, పిండి వంటలు అబ్బో చెప్పుకుంటూపోతే బోలెడు ఉన్నాయి. కేవలం రుచి మాత్రమే కాదు. వీటిని తినడం వల్ల చాలా లాభాలు ఉన్నాయని చెబుతున్నారు నిపుణులు. రెగ్యులర్గా వీటిని తింటే చాలా వరకూ సమస్యలు దూరమవుతాయని చెబుతున్నారు.

**బీపి దూరం..** బ్లడ్ ప్రెజర్ ఎక్కువగా ఉండడం గుండె జబ్బులు, స్ట్రోక్స్కి కారణం. నువ్వుల్లో మెగ్నీషియం ఎక్కువగా ఉంటుంది. ఇది రక్తపోటును తగ్గించేందుకు సాయపడుతుంది. అదనంగా, నువ్వుల్లో లిగ్నాన్స్, విటమిన్ ఈ, ఇతర యాంటీ ఆక్సిడెంట్స్ మీ ధమనుల్లో ఫలకం ఏర్పడకుండా అడ్డుకుంటాయి. రక్తపోటు పెరగకుండా చూస్తాయి. అధ్యయనంలో అధిక రక్తపోటు ఉన్నవారు ప్రతి రోజూ నువ్వులు తీసుకోవడం వల్ల సిస్టోలిక్ రక్తపోటులు తగ్గుదల ఉందని తేలింది.

**కొలెస్ట్రాల్ దూరం..** కొన్ని అధ్యయనాల ప్రకారం నువ్వులు తినడం వల్ల కొలెస్ట్రాల్, ట్రై గ్లిజరైడ్స్ తగ్గుతాయి. ఈ రెండింటి కారణంగానే గుండె సమస్యలు పెరుగుతాయి. నువ్వుల్లో సంతృప్త కొవ్వు, బహుళ అసంతృప్త కొవ్వు, మోనోశాచురేటెడ్ కొవ్వులు ఉన్నాయి. వీటిని తినడం వల్ల గుండె జబ్బుల ప్రమాదం తగ్గుతుందని పరిశోధనలు సూచిస్తున్నాయి. నువ్వుల్లో రెండు రకాల సమ్మేళనాలు ఉంటాయి. అవి లిగ్నాన్స్, ఫైటోస్టెరాల్స్. ఇవి రెండు కూడా కొలెస్ట్రాల్ని తగ్గిస్తాయి. అధికంగా కొవ్వు ఉన్నవారు 2 నెలల పాటు రోజూ కొన్ని నువ్వులు తిన్నారు. ఆ తర్వాత వారిని పరీక్షించాక చెడు కొలెస్ట్రాల్ తగ్గినట్లు తేలింది.

**ఎముకలకి మంచిది..** నువ్వులలో ఎముకల ఆరోగ్యాన్ని పెంచే ఎన్నో పోషకాలు ఉన్నాయి. ముఖ్యంగా కాల్షియం. వీటితో పాటు ఆక్సలేట్స్, ఫైలేట్స్ అనే సమ్మేళనాలు ఉంటాయి.ఇవి అంతగా మంచివి కావు. వీటిని తినడం వల్ల ఖనిజాల శోషణ తగ్గుతుంది. అందుకే వీటిని యాంటీ న్యూట్రియెంట్స్ అంటారు. అయితే, వీటి ప్రభావం ఎక్కుగా ఉండొద్దంటే నువ్వులను పచ్చిగాతినకుండా వాటిని వేయించడం, మొలకెత్తించి, నానబెట్టి తినడం మంచిది.

మొలకెత్తిన నువ్వుల్లో ఫైటేట్, ఆక్సలేట్ గాఢత 50 శాతం తగ్గుతుందని తేలింది.

**కీళ్ళనొప్పులు దూరం..** కీళ్ళనొప్పులతో బాధపడేవారు రెగ్యులర్గా వీటిని తినడం వల్ల మేలు జరుగుతుంది. ఆస్టియో ఆర్థరైటిస్ కారణంగా కీళ్ళనొప్పులు పెరుగుతాయి. నువ్వుల్లో సెసమిన్ అనే సమ్మేళనం యాంటీ ఇన్ఫమేటరీ, యాంటీ ఆక్సిడెంట్ ప్రభావాలను కలిగి ఉంటుంది. అది మీ మృదులాస్థిని కాపాడుతుంది.

అందుకే రెగ్యులర్గా వీటిని తినడం మంచిది.

**బ్లడ్ షుగర్ లెవల్స్ తగ్గడం..** నువ్వుల్లో కార్బోహైడ్రేట్స్ తక్కువగా ఉండడమే కాకుండా ప్రోటీన్, హెల్దీ ఫ్యాట్స్ ఎక్కువగా ఉంటాయి. ఇవన్నీ రక్తంలో చక్కెరను కంట్రోల్ చేస్తాయి. అదనంగా, ఈ విత్తనాల్లో పినోరెసినోల్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది జీర్ణ ఎంజైమ్ మాల్టేస్ చర్యను నిరోధించడం ద్వారా రక్తంలో చక్కెరను కంట్రోల్ చేస్తుంది. మాల్టేస్ని కొన్ని ఫుడ్స్లో స్వీటెనర్గా వాడతారు.

చివరిగా.. ఏం తినాలన్నా ఎంత పరిమాణంలో తినాలన్నా ఒక్కసారి మీ హెల్త్ కండీషన్ ఏంటి.. ఎంత మోతాదులో తింటే లాభం ఇవన్నీ తెలుసుకుని తినడం మంచిది. ఇందుకోసం మీ డాక్టర్ని సంప్రదించాల్సిందే.

# జాజికాయతో అనారోగ్యాలకు దూరం



జాజికాయ.. బిర్యాణీకి ఎక్స్ట్రా టేస్ట్ తీసుకొస్తుంది. మాంసాహార వంటల్లో రుచికి, సువాసనకు తప్పనిసరిగా వాడతారు. దీన్ని కిళ్లీ/తమలపాకుల్లో వేసి తీసుకుంటారు. దీన్నే మేస్, నట్మెగ్ అంటారు. జాజికాయ వంటలకు టేస్ట్, వాసన తీసుకురావడమే కాదు.. మన ఆరోగ్యానికీ ఎంతో మేలు చేస్తుంది. ఆయుర్వేదంలోనూ దీన్ని అనేక వ్యాధుల చికిత్సలో వాడుతుంటారు. జాజికాయలో ఫైబర్, థియామిన్, విటమిన్ బి 6, కాల్షియం, ఐరన్, మాంగనీస్, పొటాషియం తదితర పోషకాలు సమృద్ధిగా ఉంటాయి. అందువల్ల మన శరీరానికి పోషణ లభిస్తుంది. అలాగే రక్త సరఫరా మెరుగు పడుతుంది. జాజికాయ తీసుకుంటే.. ఆరోగ్యానికి ఎలాంటి మేలు జరుగుతుందో తెలుసుకోవాలి.

**డయాబెటిస్కు చెక్..**

జాజికాయ తీసుకుంటే.. డయాబెటిక్ పేషెంట్స్కు మేలు జరుగుతుందని నిపుణులు చెబుతున్నారు. జాజికాయ ప్యాంక్రియాటిక్ పనితీరును మెరుగుపరుస్తుంది. ఇది రక్తంలో చక్కెర స్థాయిని తగ్గించడంలో సహాయపడుతుందని తేలింది. కానీ, ఇది తీసుకునే ముందు డాక్టర్నను సంప్రదించడం మేలు.

**కొలెస్ట్రాల్ కరుగుతుంది..**

జాజికాయకు అధిక కొలెస్ట్రాల్, ట్రైగ్లిజరైడ్లను తగ్గించే సామర్థ్యం ఉందని స్పష్టం చేసింది. కొలెస్ట్రాల్, ట్రైగ్లిజరైడ్ రెండూ శరీరానికి అవసరమైన జిగట పదార్థాలు. కానీ, ఇవి శరీరంలో అధికంగా ఉంటే.. సిరల్లో పేరుకుపోతాయి . గుండెపోటు, స్ట్రోక్ వచ్చే ప్రమాదం ఉంది.

**మగవారికి మేలు చేస్తుంది..**

బలహీనమైన లైంగిక సామర్థ్యం, ఇన్ఫెర్టిలిటీ సమస్యలతో బాధపడే మగవారికి జాజికాయ మేలు చేస్తుంది. ఇది లైంగిక ప్రేరేపణను మెరుగుపరుస్తుందని అనేక అధ్యయనాలు స్పష్టం చేశాయి. సెక్స్ సామర్థ్యాన్ని పెంచడమే కాకుండా వీర్యకణాలను వృద్ధి చేయడంలో సాయపడుతుంది. పురుషుల్లో ఏర్పడే నపుంసకత్వం, శీఘ్ర స్కలనం వంటి లైంగిక సమస్యలను దూరం చేస్తుంది.

**కీళ్ల నొప్పులు దూరం అవుతాయ్..**

దీర్ఘకాలిక వాపు వల్ల అర్థరైటిస్, కీళ్ల నొప్పులు, గుండె జబ్బులు, డయాబెటిస్ వచ్చే ప్రమాదం ఉంది. జాజికాయలో యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు ఉన్నాయి, ఇది శరీరంలోని వాపులను తొలగిస్తుంది. ఈ సమస్యలు వచ్చే ముప్పు తగ్గుతుంది.

**ఇన్ఫెక్షన్లకు చెక్..**

E. coli వంటి బ్యాక్టీరియా ప్రమాదకరమైన ఇన్ఫెక్షన్లకు కారణమవుతుంది. జాజికాయ మన డైట్లో చేర్చుకుంటే.. ఇన్ఫెక్షన్ల నయం అవుతాయి. జాజికాయలో యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు ఉన్నాయి, ఇవి బ్యాక్టీరియల్ ఇన్ఫెక్షన్లకు దివ్యౌషధంలా పనిచేస్తాయి.

**మీ మూడ్ రిఫ్రెష్ చేస్తుంది..**

శీతాకాలంలో బద్ధకంగా, విచారంగా అనిపిస్తూ ఉంటుంది. ఇది సీజనల్ డిజార్డర్. జాజికాయ మానసిక స్థితిని రిఫ్రెష్ చేస్తుంది. ఇది యాంటిడిప్రెసెంట్ డ్రగ్స్ లాగా పనిచేసి డిప్రెషన్, స్ట్రెస్ నుంచి ఉపశమనం కలిగిస్తుంది.

**మెదడు యాక్టివ్ అవుతుంది..**

ఈ కాయలో లభించే 'మిరిస్టిసిన్' అనే పదార్థం మెదడు చురుగ్గా పనిచేసేందుకు సహకరిస్తుంది. అంతేకాక అల్జీమర్స్ తాలూకు లక్షణాలను ఆలస్యం చేయడానికి జాజికాయ సహాయపడుతుంది.

# మెనోపాజ్ సమయంలో ఈ ఆహారం కచ్చితంగా తీసుకోవాలి



మెనోపాజ్.. స్త్రీ పునరుత్పత్తి వయసు అయిపోయిందనడానికి ఇది సూచన. పన్నెండు నెలల పాటు పూర్తిగా పీరియడ్స్ రాకుండా ఉండడాన్నే మెనోపాజ్ అంటారు. మన దేశంలో 46 ఏళ్ల నుంచి 52 ఏళ్ల వరకు ఈ దశ ఉంటుంది. పుట్టుకతోనే మహిళలకు కొన్ని లక్షల అండాలు అండాశయాల్లో ఉంటాయి. వయసుతో పాటు అవన్నీ తరిగిపోతూ ఉంటాయి. చివరిగా అడుగంటిపోతాయి. అప్పటి నుంచి మెనోపాజ్ లక్షణాలు బయటపడటం మొదలవుతాయ్. ఈ సమయంలో హార్మోన్లలో వచ్చే తేడాల కారణంగా భావోద్వేగాల్లో మార్పులు, శారీరక ఇబ్బందులూ వస్తాయి. అండాశయాల నుంచి హార్మోన్ల విడుదల ఆగిపోవడం, ముఖ్యంగా ఈస్ట్రోజెన్ స్థాయి తగ్గడం వల్ల కొన్ని సమస్యలు ఎదురవుతూ ఉంటాయి. గుండె దడగా అనిపించడం, రాత్రి పూట చమటలు పట్టడం, ఎక్కువసార్లు యూరిన్కెళ్లడం, మూత్రనాళం ఇన్ఫెక్షన్, ఎముకలు బలహీన పడటం, బరువు పెరగడం లేదా తగ్గిపోవడం వంటి సమస్యలు ఇబ్బంది పడుతూ ఉంటాయి. మెనోపాజ్ లక్షణాలు నుంచి ఉపశమనం పొందడానికి మన లైఫ్స్టైల్లో మార్పులు చేసుకోవాలని, ముఖ్యంగా మంచి ఆహారపు అలవాట్లు చేసుకోవాలని నిపుణులు చెబుతున్నారు. మెనోపాజ్ సమయంలో మహిళలు తీసుకోవలసిన డైట్ గురించి మనకు వివరించారు.

**డైరీ ఉత్పత్తులు తీసుకోండి..**

మెనోపాజ్ సమయంలో.. ఈస్ట్రోజెన్ స్థాయిలలో క్షీణత కారణంగా బోన్ ఫ్రాక్చర్ ఎక్కువగా అవుతాయి. పాలు, పెరుగు, చీజ్ వంటి పాల ఉత్పత్తులలో కాల్షియం, భాస్వరం, పొటాషియం, మెగ్నీషియం, విటమిన్లు D, k పుష్కలంగా ఉంటాయి. ఈ పోషకాలు ఎముకలను ఆరోగ్యంగా ఉంచుతాయి. డైరీ ఉత్పత్తులలో అమైనో యాసిడ్స్ ఎక్కువగా ఉంటాయి.. ఇవి నిద్రలేమి సమస్యను దూరం చేస్తాయి. ఒక అధ్యయనంలో, విటమిన్ డి, కాల్షియం ఎక్కువగా తీసుకునే స్త్రీలలో చిన్న వయసులోనే మెనోపాజ్ బారిన పడే ముప్పును తక్కువగా ఉంది.

**ఆరోగ్యకరమైన కొవ్వులు..**

ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్ వంటి ఆరోగ్యకరమైన కొవ్వులు మెనోపాజ్ దశలో ఉన్న మహిళలకు ఎంతో సహాయపడతాయి. ఒమేగా-3 సప్లిమెంట్స్ హాట్ ఫ్లాషెస్, రాత్రి చెమటలు పట్టడాన్ని నివారిస్తాయని ఓ అధ్యయనం స్పష్టం చేశాయి. మీ ఆహారంలో మాకేరెల్, సాల్మన్ , ఆంకోవీస్ వంటి ఫ్యాటీ ఫిషెస్ చేర్చుకోండి. అవిసె గింజలు, చియా సీడ్స్లోనూ ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్ పుష్లలంగా ఉంటాయి.

**తృణధాన్యాలు..**

తృణధాన్యాలలో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. వీటిలో ఫైబర్, విటమిన్ బి, థయామిన్, నియాసిన్, రిబోఫ్లావిన్, పాంతోతేనిక్ యాసిడ్ వంటి పోషకాలు అధికంగా ఉంటాయి. తృణధాన్యాలు ఎక్కువగా తీసుకుంటే.. గుండె జబ్బులు, క్యాన్సర్, అకాల మరణాలు ప్రమాదాన్ని తగ్గిస్తుంది.

రుతుక్రమం ఆగిపోయిన 11,000 మంది స్త్రీలపై జరిపిన ఒక అధ్యయనం ప్రకారం, రోజుకు.. 2,000 కేలరీలకు 1.3 గ్రాముల ఫైబర్ తీసుకునే వారితో పోలిస్తే.. 2,000 కేలరీలకు 4.7 గ్రాముల హోల్గ్రెన్ ఫైబర్ను తినేవారికి 17% అకాల మరణం ప్రమాదం తగ్గుతుంది.

మీ డైట్లో బ్రౌన్ రైస్, హోల్-వీట్ బ్రెడ్, బార్లీ, క్వినోవా, ఖొరాసన్ గోధుమలు (కాముట్), రై వంటి ఆహార పదార్థాలు చేర్చుకోండి.

**తాజా కూరగాయలు, పండ్లు..**

తాజా కూరగాయలు, పండ్లలో విటమిన్లు, మినరల్స్, ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు నిండి ఉంటాయి. మన ప్లేట్లో సగం.. పండ్లు, కూరగాయలు చేర్చుకోవాలని అమెరికన్ ఫుడ్ గైడ్లైన్స్ సిఫార్సు చేసింది. మెనోపాజ్ సమయంలో ఎక్కువ కూరగాయలు, పండ్లు తినే మహిళలకు వేడి ఆవిర్లు 19 శాతం తగ్గినట్లు ఓ అధ్యయనం పేర్కొంది. బరువు తగ్గడం, ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడమే దీనికి కారణం అని గుర్తించింది.

మెనోపాజ్ సమయంలో.. స్త్రీలు ముఖ్యంగా.. క్రీసిపెరస్ కుటుంబానికి చెందిన కూరగాయలు తీసుకోవాలని డాక్టర్ సూచించారు. బ్రోకలీ తినడం వల్ల రొమ్ము క్యాన్సర్కు కారణం అయ్యే ఒక రకమైన ఈస్ట్రోజెన్ స్థాయిలు తగ్గాయని, బ్రెస్ట్ క్యాన్సర్ నుంచి రక్షించే ఈస్ట్రోజెన్ రకం స్థాయిలు పెరిగాయని ఓ అధ్యయనం స్పష్టం చేసింది.

**ఫైటోఈస్ట్రోజెన్ ఫుడ్స్..**

ఫైటోఈస్ట్రోజెన్ ఫుడ్స్ మన శరీరంలో బలహీనమైన ఈస్ట్రోజెన్లుగా పనిచేస్తాయి. ఫైటోఈస్ట్రోజెన్ ఫుడ్స్ మెనోపాజ్ దశలో ఉన్న మహిళలకు మేలు చేస్తాయని ఓ అధ్యయనం స్పష్టం చేసింది. సోయాబీన్స్, శనగలు, వేరుశెనగ, అవిసె గింజలు, బార్లీ, ద్రాక్ష, బెర్రీలు, రేగు పండ్లు, గ్రీన్, బ్లాక్ టీలో ఫైటో ఈస్ట్రోజెన్లు ఉంటాయి. ఈ ఆహార పదార్థాలు.. వేడి ఆవిర్లను తగ్గించడానికి సహాయపడతాయని అన్నారు.

**క్వాలిటీ ప్రొటీన్..**

మెనోపాజ్ తర్వాత ఈస్ట్రోజెన్ ఉత్పత్తి తగ్గుతుంది, దీని కారణంగా ఎముకలు బలహీన పడతాయి. మెనోపాజ్ దశలో ఆస్టియోపెనియా, బోలు ఎముకల వ్యాధి వచ్చే ముప్పు పెరుగుతుంది. ఈ దశలలో 20 శాతం వరకు ఎముకల నష్టం జరుగుతుందని, ప్రపంచవ్యాప్తంగా 60 ఏళ్లు పైబడిన మహిళల్లో 10 మందిలో ఒకరు బోలు ఆస్టియోపోరసిస్ బారిన పడుతున్నారని పరిశోధనలు పేర్కొన్నాయి.

దీనిని దృష్టిలో ఉంచుకని మెనోపాజ్ దశలో ఉన్న మహిళలు.. ఎక్కువ ప్రోటీన్ తీసుకోవాలని డాక్టర్ సూచించారు. ప్రోటీన్లు ఎక్కువగా ఉండే మాంసాహారం, చేప, గుడ్లు, పాల ఉత్పత్తులు, ఆకుకూరలు, నట్స్, చిక్కుడు, విత్తనాలు తీసుకోండి. ఇవి మీ డైట్లో చేర్చుకుంటే జీవక్రియలు వేగంగా జరుగుతాయి. కెలోరీలు కరుగుతాయి. ఐరన్, సెలీనియం వంటి ఖనిజలవణాలు శరీరాన్ని సమన్వయం చేస్తాయి. ఎముకలు బలంగా ఉండటానికి ప్రొటీన్ అవసరం.

# ఉదయాన్నే తేనె, నిమ్మరసం కలిపిన బ్లాక్ టీ తాగండి!



ప్రస్తుత రోజుల్లో ప్రతి ఒక్కరూ ఆరోగ్య సంరక్షణ విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాల్సిన సమయం వచ్చింది. ఎందుకంటే వాతావరణంలో కాలుష్యం, రసాయనాలతో పండించే పంటలు, నీటి కాలుష్యం, గాలి కాలుష్యం ఇవన్నీ మనకు తెలియకుండానే రోజు రోజుకూ కొత్త రోగాల్ని ప్రభావితం చేసే స్థితికి చేరుతున్నాయి. ప్రస్తుత కాలంలో మనమందరం కూడా మన జీవితంలో వివిధ రకాల ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నాము.

అయితే ఇలా తరచూ అనారోగ్య పాలు అవ్వకుండా ఉండాలంటే జీవన శైలిలో మార్పులు తప్పనిసరి. చిన్న పాటి వ్యాయామం. మంచి నిద్ర, మంచి ఆహారం తప్పనిసరి. ఇవన్నీ ఉన్నా..చిన్న చిన్న అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటుంటే ప్రతిదానికి డాక్టర్ వద్దకు పరుగెత్తడం కంటే ఇంట్లో మనకు అందుబాటులో ఉండే వాటిని ఉపయోగించవచ్చు. ఎందుకంటే ఇవి మనకు తెలియకుండానే ఆరోగ్యానికి ఎంతగానో సహాకరిస్తాయి.

అనారోగ్య సమస్యల నుండి తక్షణ ఉపశమనం కలిగించే వాటిలో బ్లాక్ టీ ఒకటి. ఒత్తిడి, అలసట ఎంత ఇబ్బంది పెడుతున్నా. చిటికెలో తయారుచేసుకుని తాగగలిగే అయితే ఈ బ్లాక్ టీ కొద్దిగా నిమ్మరసం కలిపి ఖాళీ కడుపుతో ఒక గ్లాసు బ్లాక్ టీ తాగితే అనేక ఆరోగ్య సమస్యలను పరిష్కరించడంలో సహాయపడుతుంది.

శరీరంలో టాక్సిన్స్ ను బయటకు పంపుతుంది శరీరంలో టాక్సిన్ పేరుకుపోతే తరచుగా ఆరోగ్యానికి హానికరం. రోజూ బ్లాక్ టీ తాగితే శరీరంలో పేరుకుపోయిన టాక్సిన్స్ తొలగించి ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి సహాయపడుతుంది. తేనెతో కూడిన బ్లాక్ టీ ప్రముఖ డిటాక్సిఫైయర్లలో ఒకటి. ఇది శరీరంలోని అన్ని రకాల టాక్సిన్స్ ను తొలగిస్తుంది. తేనెతో పాటు కొద్దిగా నిమ్మరసం కూడా ఇందు లో కలుపుకోవచ్చు. దీని ద్వారా మనం అనేక ఆరోగ్య సమస్య లకు పరిష్కారాలను కనుగొనవచ్చు.

జీర్ణ సమస్యలను నివారిస్తుంది. జీర్ణ సమస్యలు అనేక రకాలుగా ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయి. బ్లాక్ టీ జీర్ణక్రియలో సహాయ పడుతుంది మరియు అన్ని జీర్ణ సమస్యలను నయం చేస్తుంది. ఇది అన్ని రకాల కడుపు సమస్యలను నయం చేస్తుంది. అందుకు కొద్దిగా నిమ్మరసం కలిపిన బ్లాక్ టీ ని రోజూ ఉదయం పరగడుపున తీసుకోంటు త్వరిత ఉపశనం కలిగిస్తుంది.

రోగనిరోధక శక్తిని పెంచుతుంది. తేనె మరియు నిమ్మరసం కలిపిన బ్లాక్ టీ తాగితే రోగనిరోధక శక్త పెరుగుతుంది . రోగనిరోధక శక్తి తగ్గినప్పుడు, శరీరంలో ఇన్ఫెక్షన్లు, వ్యాధులు పెరుగుతాయి. కాబట్టి, అటువంటి సంక్షోభాలను నివారించడానికి కృషి చేయాలి. తరచుగా ఆరోగ్యానికి హాని కలిగించే పరిస్థితులపై చాలా శ్రద్ధ ఉండాలి. కాబట్టి మీ దిన చర్యలో బ్లాక్ టీ ని తప్పనిసరిగా చేర్చుకోవాలి.

ఫ్లూ, జ్వరం మరియు జలుబు శరీరంలో వ్యాధినిరోధక శక్తి తగ్గినప్పుడు జ్వరం, జలుబు, అలసట, నీరసం ఎప్పుడైనా వచ్చే అవకాశం ఉంది. అందువల్ల, ఒక గ్లాసు బ్లాక్ టీ ఈ పరిస్థితులను పరిష్కారం చూపగలదు. ఫ్లూ మరియు జలుబు నివారించాలంటే బ్లాక్ టీకి కొద్దిగా నిమ్మరసం చేర్చి తాగడం ఉత్తమం. బ్లాక్ టీ తాగితే జ్వరం మరియు జలుబుకు అద్భుతమైన నివారణ.

ఇది అనేక వ్యాధుల నుండి రక్షిస్తుంది నిమ్మరసం, తేనె కలిపి తీసుకునే బ్లాక్ టీలో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. రోజూ నిమ్మరసం తేనె కలిపిన బ్లాక్ టీ తాగితే అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందుతారు. ఇది అనేక వ్యాధుల నుండి రక్షిస్తుంది. కాబట్టి దీన్ని అలవాటు చేసుకోవడం మంచిది.

ఊబకాయం మరియు పొట్ట కొవ్వు తగ్గిస్తుంది అధికబరువు మరియు అధిక కొలెస్ట్రాల్ తో ఇబ్బంది పడే వారికి బ్లాక్ టీ మరియు నిమ్మరసం ఒక అద్భుత హోం రెమెడీ. స్థూలకాయానికి ఇక ఉత్తమమైన నివారణలలో ఒకటి. ఊబకాయం మరియు పొట్ట కొవ్వుకు తగ్గించడంలో ఉత్తమ పరిష్కారాలలో ఒకటి అనడంలో సందేహం లేదు. బరువు తగ్గడానికి, కొవ్వు తగ్గించుకోవాలనే వారికి బ్లాక్ టీ, తేనె మరియు నిమ్మరసం మంచి మందు.కాబట్టి దీన్ని ఉదయం పరకడుపుతో తీసుకోండి.

ఇక అలసట ఉండదు అలసట అనేది అనేక అనారోగ్య సమస్యలకు ప్రారంభ సంకేతం. బ్లాక్ టీ యాంటీఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉండటం వల్ల అలసటను ఎదుర్కోగల శక్తిని అందించడంలో బ్లాక్ టీ అగ్రగామిగా ఉంది. మీకు అలసటగా అనిపించినప్పుడు వెంటనే ఒక కప్పు బ్లాక్ టీ తాగితే శరీరం మరియు మనస్సుకు శక్తినిస్తుంది.

చర్మ క్యాన్సర్కు ఉత్తమ మందు క్యాన్సర్ లో వివిధ రకాలున్నా, అవి చర్మ క్యాన్సర్ విషయంలో, ఆరోగ్య సమస్యలు మనల్ని చాలా ప్రభావితం చేస్తాయి. అందువల్ల, బ్లాక్ టీ, తేనె మరియు నిమ్మరసం మిశ్రమం చర్మ క్యాన్సర్ను నయం చేయడానికి సహాయపడుతుంది. నిమ్మరసంలో ఉండే యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఫంగల్ గుణాలు ఇన్ఫెక్షన్ను దూరం చేస్తాయి. కాబట్టి పైన పేర్కొన్న అన్ని ప్రయోజనాలు మీ ఆరోగ్యానికి చాలా సహాయకారిగా ఉంటాయి.

# క్యాబేజీ తినడం లేదా..



క్యాబేజ్ చాలా తక్కువ మంది వాడే కూరగాయ ఇది. ఈ క్యాబేజీని నూడుల్స్, మంచురియా వంటి వాటి లో ఎక్కువగా ఉపయోగిస్తుంటారు. ఏడాది పొడవునా లభ్యమయ్యే ఈ కూరగాయలో ఎన్నో పోషకాలు ఉన్నాయి. అయితే చాలా మంది క్యాబేజీని తినేందుకు ఆసక్తి చూపరు. క్యాబేజీ తినడం వల్ల లాభాలు తెలిస్తే అస్సలు తినకుండా ఉండలేరు.

విటమిన్ సి క్యాబేజీలో యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ ఇన్ఫమేటీరీ లక్షణాలుంటాయి. దీనిలో పీచుపదార్థాలు, రైబోఫ్లేవిన్, ఫొలేట్, విటమిన్ సి, థయామిన్, విటమిన్ బి6, మెగ్నీషియం, నియాసిన్, కాల్షియం, భాస్వరం, ఇనుము, పొటాషియం, జింక్ వంటి పోషకాలు పుష్కలం. ఇవి ఎన్నో అనారోగ్య సమస్యలను తగ్గిస్తాయి. క్యాబేజీని తినడం వల్ల అనేక రకాల ఆరోగ్యప్రయోజనాలను ఉన్నాయి.

బీటా కెరోటిన్ వీటిలో ఉండే బీటా కెరోటిన్ కంటి లోపల మచ్చలను తగ్గించటంలో ఉపయోగపడుతుంది. అంతేకాక కంటి శుక్లాలు రాకుండా రక్షణగా ఉంటుంది. క్యాబేజీలో ఎమినో యాసిడ్స్ సమృద్ధిగా ఉండడం వలన కడుపు మంట సమస్య రాదు. క్యాబేజీలో విటమిన్ సి సమృద్ధిగా ఉండడం వలన శరీరంలో వ్యాధినిరోధక శక్తి పెరుగుతుంది.

అల్జీమర్స్ సమస్యను నివారించే విటమిన్ K రెడ్ క్యాబేజీలో సమృద్ధిగా ఉంటుంది. క్యాబేజీ రసంలో గ్లూటమిన్ అనే కంటెంట్లో యాంటీ అల్సర్ గుణాలు కలిగి ఉన్నాయి. అందువల్ల కడుపులో మంట,కడుపులో పూతలు తగ్గుతాయి. కాబట్టి కడుపు మంట ఉన్నప్పుడు క్యాబేజీ రసం త్రాగితే ప్రయోజనం ఉంటుందని చెబుతున్నారు.

డయాబెటీస్ డయాబెటీస్ పేషెంట్లకు క్యాబేజీ మంచి ప్రయోజనకరంగా ఉంటుందట. ఎందుకంటే క్యాబేజీ ఇన్సులిన్ స్థాయిలను పెంచడానికి, రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడానికి ఉపయోగపడుతుంది. క్యాబేజీని తింటే రక్తంలో చక్కెర స్థాయిలను పెరిగే అవకాశమే ఉండదు. క్యాబేజీ జీర్ణక్రియకు ఎంతో మేలు చేస్తుంది. ఈ కూరగాయలో ఎక్కువ మొత్తంలో ఫైబర్ కంటెంట్ ఉంటుంది. ఇది జీర్ణక్రియ పనితీరును మెరుగుపరుస్తుంది.

గుండె క్యాబేజీ గుండెను ఆరోగ్యంగా ఉంచడానికి కూడా సహాయపడుతుంది. దీనిలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు గుండెను రక్షించడానికి సహాయపడతాయి. క్యాబేజీని తరచుగా తింటే గుండెకు సంబంధించిన వ్యాధులొచ్చే ప్రమాదం చాలా వరకు తగ్గుతుందని నిపుణులు చెబుతున్నారు. గుండె కూడా ఆరోగ్యంగా ఉంటుంది. క్యాబేజీలో పుష్కలంగా ఉండే పాలీఫెనాల్స్, ఆంథోసైనిన్స్ లు జీర్ణ సమస్యలను తగ్గించడానికి సహాయపడుతుంది.

# తక్షణం సమస్య పరిష్కరిస్తా

## బాధితునికి భరోసా ఇచ్చిన మంత్రి అమర్నాథ్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** తమ సమస్యలను చెప్పుకోడానికి వచ్చిన బాధితుల గోడు వినడానికి కూడా చాలామంది నాయకులు ఇష్టపడరు. జనం చెప్పుకునే సమస్యలు విన్నా, పరిష్కారం చూపకుండా... చూద్దాంలే అంటూ వెనుదిరిగే నేతలు లేకపోలేదు.. బాధితుల సమస్యలను పరిష్కరిస్తానని చేతిలో చెయ్యేసి చెప్పి భరోసా ఇచ్చే నాయకులు ఎంతమంది ఉంటారు? నేటి తరం నాయకుల్లో ఇటువంటి నాయకులను వేళ్ళ మీద లెక్కపెట్టొచ్చు. అందులో గుడివాడ అమర్నాథ్ ఒకరు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా అనకాపల్లి మండలం అక్కిరెడ్డిపాలెం మెట్ట మీద కాలనీలో సోమవారం రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ పాల్గొన్నారు. గడపగడపకు వెళ్లి ప్రభుత్వ పథకాలను అందజేస్తున్న అమర్నాథ్ కు సాలపు పెంటయ్య అనే వ్యక్తి ఆయన వచ్చి తన గోడు వెళపుచ్చుకున్నాడు. పెంటయ్య తల్లిదండ్రుల నుంచి విడిపోయి భార్యాబిడ్డలతో గ్రామంలోని మోదకొండమ్మ గుడి సమీపంలో జీవనం సాగిస్తున్నాడు. చాలా కాలం కిందట పెంటయ్యకు ప్రభుత్వం మూడు సెంట్ల స్థలాన్ని మంజూరు చేసింది. అయితే ఆ స్థలానికి పక్కనే కళ్యాణ మండపం నిర్మిస్తున్నందువలన స్థానిక పెద్దలంతా కలిసి పెంటయ్య స్థలాన్ని కూడా కళ్యాణ మండపానికి ఇమ్మనమని కోరారు. దాంతో పెంటయ్య స్థలాన్ని కళ్యాణ మండపానికి ఇచ్చేశాడు. అప్పటినుంచి స్థలం లేక, సొంత ఇల్లు లేక అత్త వారి ఇంటి వద్ద జీవనం సాగిస్తున్నాడు. తమ గ్రామంలో ఏర్పాటు చేస్తున్న జగనన్న ఇళ్ల కాలనీలో తనకు కనీసం సెంటున్నర స్థలమైన ఇమ్మనమని పెంటయ్య చాలాకాలంగా అధికారులను వేడుకుంటున్నాడు. ఇంటి స్థలం కోసం దరఖాస్తు చేసుకున్నా, దరఖాస్తు ఆర్డిఓ దగ్గరికి వెళ్ళేటప్పటికి రిజెక్ట్ అవుతోందని ఆయన మంత్రి అమర్నాథ్ వద్ద ఆవేదన వ్యక్తం చేశాడు. వెంటనే మంత్రి అమర్నాథ్, పెంటయ్య చేతిలో చేయి వేసి నీ సమస్య తక్షణం పరిష్కారం అయ్యేలా చూస్తా అని హామీ ఇచ్చారు. ఈ సన్నివేశం చూసి అక్కడున్న స్థానికులను ఆకట్టుకుంది.

ఇదిలా ఉండగా గ్రామ ప్రజలకు సురక్షిత నీటిని అందించే కార్యక్రమంలో భాగంగా 10.30 లక్షల రూపాయలతో నిర్మించిన ఓవర్ హెడ్ ట్యాంక్ ను మంత్రి అమర్నాథ్ మంత్రి అమర్నాథ్ ప్రారంభించారు. ప్రభుత్వం నుంచి మంజూరైన పథకాలకు సంబంధించిన లబ్ధిపత్రాలను మంత్రి అమర్నాథ్ లబ్ధిదారులకు అందజేశారు. గ్రామంలో కాలువల ఏర్పాటుకు తక్షణం చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. అలాగే ఈ గ్రామంలో చాలామందికి సాంకేతికపరంగా పథకాలు అందకపోవడం పట్ల మంత్రి అమర్నాథ్ సచివాలయ సిబ్బందిని పిలిచి ఆరా తీశారు. వీలైనంత వరకు ప్రజలకు సహకరించడానికి సచివాలయ సిబ్బంది పనిచేయాలని మంత్రి ఆదేశించారు. ఈ సందర్భంగా ఒక వికలాంగునికి ఎలక్ట్రికల్ చక్రాల బండి ఇవ్వాల్సిందిగా అధికారులను ఆదేశించారు. అలాగే ఒక వికలాంగురాలు ఇంటి స్థలం కోసం మంత్రిని కోరగా, ఇందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజాహితం కోసం పని చేస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గ్రామాలలో ఉన్న సమస్యలతో పాటు, ప్రభుత్వపరంగా పరిష్కారం కాని వ్యక్తిగత సమస్యలను కూడా పరిష్కరించాలన్న ఉద్దేశంతోనే గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాలు చేపట్టారని అన్నారు. ప్రజలు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

ఈ కార్యక్రమంలో అనకాపల్లి ఎంపీపీ గొర్లి సూరిబాబు, అక్కిరెడ్డి పాలెం సచివాలయ కన్వీనర్లు నారాపిన్ని ప్రసాద్,మామిడి ధన లక్ష్మి, సీరంసెట్టి అప్పలరాజు, సాలపు అప్పల నాయుడు,మాజీ ప్రెసిడెంట్ బోయినపల్లి వెంకట రఘు,ఎ.రాజశేఖర్,బొండా అప్పారావు, ఆర్. గోపి, పి శ్రీనివాస్, కలగా గున్నయ నాయుడు, సాలపు నంది బాబు, బోడి గోవింద్, సచివాలయ సిబ్బంది, వాలంటీర్స్, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రోగులకు ఆహారం అందించాలి : సిపిఎం



**నక్కపల్లి, (విశాఖ సమాచారమ్):** నక్కపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు ఉదయం టిఫిన్, మధ్యాహ్నం, రాత్రి సమయంలో భోజనాలు పెట్టాలని కోరుతూ ఈరోజు CPM పార్టీ ఆధ్వర్యంలో అనకాపల్లి జిల్లా కలెక్టర్ గారు కి స్పందన కార్యక్రమంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా CPM జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు మాట్లాడుతూ గత 2 సంవత్సరాలు గా నక్కపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు ఉదయం టిఫిన్, మధ్యాహ్నం, రాత్రి సమయాల్లో భోజనాలు పెట్టడం లేదు దీని కారణంగా రోగులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు వెంటనే టిఫిన్, భోజనాలు పెట్టేవిధంగా చర్యలు తీసుకోవాలని కోరారు, అంతే కాకుండా మంచి నీరు సౌకర్యం కల్పించాలని కోరారు, ప్రస్తుతం 30 పడకల నుండి 50 పడకులకు ఆసుపత్రి స్థాయిని పెంచారు దీని కారణంగా పాత బోరువెల్ నుండి వస్తున్న నీరు ప్రస్తుతానికి సరిపోవడం లేదని దీని కారణంగా రోగులు బాత్ రూమ్ లో వాడకానికి తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు వెంటనే సరిపడా నీరు సౌకర్యం కల్పించాలని కోరారు దీనిపై స్పందించిన కలెక్టర్ గారు వెంటనే ఈ సమస్య లు పరిష్కారం చేస్తామని తెలిపారు. అన్ని వసతులు మేరుగు పరసి సరైన వైద్యం ను అందిచలని వారు కోరుకుంటున్నామని ఈ కార్యక్రమంలో CPM నక్కపల్లి మండల నాయకులు ఎం.మహేష్ బాబు, బి.అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

# జివిఎంసిలో "డయల్ యువర్ మేయర్", "స్పందన"



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** సోమవారం జివిఎంసి ప్రధాన కార్యాలయంలో ఉదయం 10 గంటల నుండి 11 గంటల వరకు టోల్ ఫ్రీ నెంబర్ 1800-4250-009 ద్వారా డయల్ యువర్ మేయర్ కార్యక్రమంను నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి నిర్వహించగా, ఫోన్ కాల్స్ ద్వారా 20 ఫిర్యాదులు వచ్చినవి. డయల్ యువర్ మేయర్ కార్యక్రమంలో అదనపు కమిషనర్(జనరల్) 1, ప్రధాన ఇంజనీరింగ్ విభాగమునకు 10, పట్టణ ప్రణాళికా విభాగము నకు 2, ప్రజారోగ్యానికి & సివిఓ 4, డిసి(రెవెన్యూ) 2, యుసిడి కు 1, మొత్తము 20 ఫిర్యాదులు ఫోను ద్వారా స్వీకరించారు.

జివిఎంసి ప్రధాన కార్యాలయంలో "స్పందన" కార్యక్రమంను నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి ఉదయం 11.00 గంటల నుండి నిర్వహించారు.

**"స్పందన" కార్యక్రమంలో స్వీకరించిన 40 ఫిర్యాదులు:**

"స్పందన" కార్యక్రమంలో ప్రజల నుండి నేరుగా స్వీకరించిన ఫిర్యాదులు రెండవ జోనుకు 3, మూడవ జోనుకు 10, నాలుగవ జోనుకు 8, అయిదవ జోనుకు 3, ఆరవ జోనుకు 10, ఎనిమిదవ జోనుకు 4, మెయిన్ ఆఫీసునకు 2, మొత్తము 40 ఫిర్యాదులు వచ్చాయి. వీటిలో రెవెన్యూకు 3, ప్రజా ఆరోగ్యానికి 4, టౌన్ ప్లానింగ్ కు 22, ఇంజనీరింగ్/హార్టికల్చర్ కు 5, యుసిడికి 6 ఫిర్యాదులు వచ్చాయి. వాటిని పరిశీలించి ఈ ఫిర్యాదులను 03 రోజులలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని మేయర్, కమిషనర్ అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్లు వై. శ్రీనివాస రావు, డాక్టర్ వి సన్యాసి రావు, ఎస్ ఎస్ వర్మ, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ కెఎస్ఎల్జి శాస్త్రి, ఎగ్జామినర్ ఆఫ్ అక్కౌంట్స్ వాసుదేవ రెడ్డి, పట్టణ ప్రధాన అధికారి సురేష్, డిడి(హార్టికల్చర్) ఎం. దామోదర రావు, సెక్రెటరి పి నల్లనయ్య, ఎఫ్.ఎ & ఎ.ఓ మల్లికాంబ, డిపిఓ చంద్రిక, డిసి(రెవెన్యూ) ఫణిరాం, రీజనల్ ఫైర్ ఆఫీసర్ నిరంజన్ రెడ్డి, పిఓ(యుసిడి) సూర్యకళ, పర్యవేక్షక ఇంజనీర్లు, టౌన్ ప్లానింగ్, యుసిడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విభాగాలను పరిశీలించిన రెక్టార్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రవిశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాలలో పలు విభాగాలను రెక్టార్ ఆచార్య కె.సమత సోమవారం పరిశీలించారు. విభాగాలో పరిశుభ్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. పారిశుధ్య సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ వహించాలని సిబ్బందికి ఆదేశించారు. విభాగాధిపతులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని అన్నారు. పారిశుధ్య లోపాలు లేకుండా, పరిశుభ్రంగా, ఆహ్లాదకరంగా విభాగ పరిసరాలు తీర్చిదిద్దాలన్నారు. టాయిలెట్స్ నిర్వహణ ప్రత్యక్షంగా గమనించారు. క్రింది స్థాయి సిబ్బంది నిర్లక్షంగా వ్యవహరిస్తే ఉపేక్షించేది లేదన్నారు. విద్యార్థుల ఆరోగ్యం ఎంతో ప్రధానమని, దీనిలో రాజీ పడేది లేదన్నారు.

# సంఘువిద్రోహులకు ఆశ్రయం కల్పించొద్దు.. ర్యాస్ డ్రైవింగ్ ను ప్రోత్సహించొద్దు



**చింతపల్లి, (విశాఖ సమాచారమ్):** అపరిచితులు, సంఘ విద్రోహ శక్తులకు ఆశ్రయం కల్పించొద్దు, ర్యాస్ డ్రైవింగ్ ను ప్రోత్సహించవద్దంటూ గిరి గ్రామాలలో స్థానిక ఎస్సై అరుణ్ కిరణ్ గ్రామ సభ పేరిట అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా పెదబరడ పంచాయతీ కేంద్రంలో నిర్వహించిన గ్రామ సభలో ఆయన మాట్లాడుతూ పచ్చదనానికి, ప్రశాంత వాతావరణానికి పేరెన్నిక గన్న మన్య ప్రాంతంలో అసాంఘిక కార్యక్రమాలు చోటు చేసుకోవడం బాధాకరమన్నారు. అపరిచితులు, సంఘ విద్రోహులకు ఆశ్రయం కల్పించి కేసులలో చిక్కుకోవద్దని, అదే క్రమంలో యువత ర్యాస్ డ్రైవింగ్ తదితర వాటి పట్ల గ్రామస్తులు అప్రమత్తంగా ఉండాలన్నారు. సంఘవిద్రోహులకు సహకరించి భవిష్యత్తును పాడు చేసుకోవద్దని యువతకు ఆయన హితవుపలికారు. ఈ కార్యక్రమంలో పెదబరడ, గొంది పాకల, ఎర్ర బొమ్మల సచివాలయాల మహిళా సంరక్షకురాలు మద్దెల హేమ సౌజన్య, వనము రత్నకుమారి, పిట్టల సంతోషి కుమారి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# గర్భస్థ లింగ నిర్ధారణ నేరం



**విజయనగరం:** గర్భస్థ లింగ నిర్ధారణ నేరమని, ఈ నేరానికి పాల్పడినవారికి, పిసిపిఎన్డిటి యాక్ట్-1994 ప్రకారం, 3 ఏళ్ల జైలు శిక్ష, రూ.10వేల జరిమానా విధించడం జరుగుతుందని, జిల్లా వైద్యారోగ్య శాఖాధికారిణి డాక్టర్ ఎస్వి రమణకుమారి చెప్పారు. రెండోసారి కూడా ఈ నేరం చేసినవారికి 5 ఏళ్ల వరకు జైలుశిక్ష, రూ.50వేల జరిమానా విధించడం జరుగుతుందని తెలిపారు. గర్భస్థ లింగ నిర్ధారణ చేయడమే కాకుండా, చేయాలని అడగడం కూడా నేరమేనని ఆమె స్పష్టం చేశారు.

జాతీయ బాలికల దినోత్సవం స్థానిక డిఎంఅండ్హెచ్ఓ కార్యాలయంలో సోమవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా పిసిపిఎన్డిటి యాక్ట్ పైనా, లింగ వివక్షత నిర్మూలన పైనా అవగాహన కల్పించారు. డిఎంఅండ్హెచ్ఓ రమణకుమారి మాట్లాడుతూ, లింగ వివక్షతను రూపుమాపాల్సిన బాధ్యత ప్రతీఒక్క రిపైనా ఉందన్నారు. సాధారణంగా పిండం వయసు మూడు నెలలు దాటే వరకు, లింగ నిర్ధారణ చేయడం అంత సులువు కాదని అన్నారు. మూడు నెలల తరువాత గర్భస్రావం చేయించడం, తల్లి ప్రాణాలకు చాలా ప్రమాదమని చెప్పారు. అయినప్పటికీ లింగ నిర్ధారణా పరీక్షలను అన్ని స్థాయిల్లో అరికట్టాల్సి ఉందని స్పష్టం చేశారు. లింగ నిర్ధారణ చేసే స్కానింగ్ సెంటర్లపై నిఘా పెట్టి, సమాచారం అందించాలని కోరారు.

దిశ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ శేషు మాట్లాడుతూ, ప్రజల దృక్పథంలో మార్పు వచ్చినప్పుడే లింగ వివక్షత రూపుమాపుతుందని అన్నారు. నేటి తరం ఆ దిశగా ఆలోచించాలని కోరారు. ఆడపిల్లల సంఖ్య తగ్గిపోతే, సమాజంలో వివిధ రకాల సమస్యలు ఉత్పన్నం అవుతాయని చెప్పారు. స్త్రీపురుష నిష్పత్తి సమానంగా ఉండటమే శ్రేయస్కరమని అన్నారు.

డిప్యుటీ డిఎంఅండ్హెచ్ఓ డాక్టర్ సూర్యనారాయణ, ఆర్డిఓ కార్యాలయ పరిపాలనాధికారి ప్రభాకరరావు, పిసిపిఅండ్ డిటి రాష్ట్రకమిటీ సభ్యులు చదలవాడ ప్రసాద్, నేచర్ సంస్థ ప్రతినిధి దుర్గ, పలువురు నర్సింగ్ విద్యార్థినులు మాట్లాడారు. ఈ సందర్భంగా పిసిపిఎన్డిటి చట్టానికి సంబంధించిన కరపత్రాలను, పోస్టర్లను ఆవిష్కరించారు.

# 12వ వార్డులో గడపగడపకు మన ప్రభుత్వం



**ఆరిలోవ, (విశాఖ సమాచారమ్):** జీవీఎంసీ 12 వవార్డు పరిధిలో గల బీసీ కాలనీ కొండవాలు ప్రాంతంలో గడపగడపకి మన ప్రభుత్వం కార్యక్రమాన్ని స్థానిక కార్పొరేటర్ అక్క రమా ని రోహిణి రామన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విశాఖ తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త అక్కరమాని విజయనిర్మల పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె ప్రతి గడపకు వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. జగనన్న ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు గురించి ప్రజలకు వివరించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రతి పేదవాడి కళ్ళల్లో చిరునవ్వు చూడాలని దృఢ సంకల్పంతో అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని, మహిళలు రాజకీయంగా సామాజికంగా ఆర్థికంగా బలోపేతం చెందాలని లక్ష్యంతో మహిళలకు 50% రిజర్వేషన్ కల్పించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కే చెందుతుందని ఆమె అన్నారు. మహిళల కోసం అనేక సంక్షేమ పథకాలు తీసుకొచ్చి ఆర్థిక చేయూతనందిస్తున్నారని ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ అక్కరమాని రోహిణి, 12 వ వార్డు వైసిపి అధ్యక్షుడు కన్నేటి సుబ్బారెడ్డి, స్థానిక వైకాపా నాయకులు, సచివాలయ సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.






VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : S.Veerabhadra Rao , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16,Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345,
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96660 15921, Paravaada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389,
Cheedikaada : Cell: 97686 33999, Gaajuwaaka : Cell: 70139 78488